

# వైభవోపేతంగా రాజన్న ఉత్సవమూర్తుల పల్లకి సేవ

- భీమేశ్వర స్వామి ఆలయంలో లాంఛనంగా అర్జిత సేవలు ప్రారంభం
- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

13లో




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## రామగుండం ఎయిర్‌పోర్ట్ దిశగా

# మరో అడుగు

(ఎఎఐ)కు ఫ్రీఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లింపు

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ

రామగుండంలో ఎయిర్‌పోర్ట్ స్థాపన కొరకు తన పోరాటం ఆగదు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: రామగుండం ఎయిర్‌పోర్ట్ దిశగా మరో అడుగు పడిరదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రూ.40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ)కు ఫ్రీఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించిందని, ఇది రామగుండం ఎయిర్‌పోర్ట్ స్థాపన దిశగా ఒక చారిత్రాత్మక ముంద డుగని తెలిపారు. రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాల శాఖ (టిఆర్అండ్‌బి) ఆదేశాలు జారీ చేసిందని, పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో 591 ఎకరాల భూమిపై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని తెలిపారు.

2లో

## మాజీ మంత్రి.. ప్రస్తుత ఎంపి ఈటల రాజేందర్‌పై.. బిఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి..

బిసి రిజర్వేషన్‌లపై మొసలికన్నీరు వద్దు.. బిల్లును పార్లమెంట్‌లో అమోదింపచేయ్.. బిఆర్ఎస్ నేతల డిమాండ్


4లో

## అనుకున్నదొకటి...

# అయ్యిందొకటి!

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో

రిజర్వేషన్ల సాధనకు ఏళ్ళ తరబడి బీసీ సంఘాలు, వివిధ పార్టీల బీసీలు ఐక్య ఉద్యమాలు చేపట్టారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ దశలలో ఉద్యమాలు చేపట్టి ఎట్టకేలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేసేలా విజయం సాధించారు. రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ ఆమోదానికి పంపారు.




- రిజర్వేషన్ల సాధనకై పోరుకు సిద్ధమవుతున్న బీసీలు
- ఈనెల 13న జాతీయ రహదారుల దిగ్బంధనం
- ఈనెల 14న రాష్ట్ర బంద్ కు పిలుపు
- అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేలా ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు

2 లో

## ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని

# బలోపేతం చేయాలి



2లో

సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

ఐ సి సి పరిశీలకులు డా, నరేష్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి "సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సంగథన్ సృజన్ అభియాన్‌ను ప్రారంభించనున్నారు . జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డిసిసిలు) శక్తివంతం చేయడం మరియు కొత్త జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ స్థావరాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు బలోపేతం చేయడం ఈ ప్రచారం లక్ష్యంమని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ అన్నారు.

# అనుకున్నదొకటి... అయ్యిందొకటి!

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించి మొదటి దశ నామినేషన్ల స్వీకరణ ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఎంతో పోరాటం చేసి సాధించుకున్న రిజర్వేషన్లు అమలు జరగకుండా బ్రేక్ పడటంతో బీసీలు, బీసీ సంఘాల నేతలు పోరాటానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీని తద్వారా కామారెడ్డి డిక్లరేషన్ అమలకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కోర్టు స్టే ఇవ్వడంతో అనుకున్నదొకటి అయిందొకటి అన్నట్లుగా జరిగింది. ఈ నేపద్యంలో ఎలాగైనా సరే న్యాయ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకొని ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాలు పట్టుబడుతున్నాయి. ప్రభుత్వం కూడా 42!! రిజర్వేషన్లను అమలు చేస్తూనే ఎన్నికలకు వెళ్లే నిర్ణయంతో ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులతో, రాష్ట్ర మంత్రులతో చర్చలు చేస్తున్నారు. అవసరమైతే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుపై చర్చిస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారై నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత వివిధ రాజకీయ పక్షాల నాయకులంతా ఎన్నికలకు సిద్ధమైన తరుణంలో స్టే రావడంతో పార్టీ శ్రేణులు అంతా గందరగోళంలో పడ్డారు. ముఖ్యంగా అధికార పార్టీ ఇరుకున పడింది. ఈ సమస్యను సాకుగా తీసుకొని ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే వ్యూహాలు రూపొందిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అధికార పార్టీదే తప్పు అన్నట్లుగా విమర్శనాస్త్రాలు సంధిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ మాత్రం సమస్యను అధిగమించేలా బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసేలా చర్చలు సంప్రదింపులు జరుపుతుంది. కాలమే సమస్యకు పరిష్కారం చూపనుంది. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బీసీలు తమ ఆత్మ గౌరవము, రాజకీయ రిజర్వేషన్ల లో వాటా కోసం ఐక్య పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఈనెల 14న తలపెట్టిన బీసీల రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. బీసీల ఉద్యమానికి ఒక స్వరూపం తెచ్చే సమయం ఆసన్నమైందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీల రాజ్యాధికారానికి ఆదిపత్య కులాలు, పాలకవర్గాలు అడ్డుపడటం అన్యాయమని బీసీ సంఘాల నాయకులంటున్నారు. రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు. రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు సుప్రీంకోర్టు రివ్యూ కోరాలని ప్రభుత్వాన్ని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. బీసీల ఉద్యమంలో భాగంగా ఈనెల 13న జాతీయ రహదారుల దిగ్బంధనం చేయాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల సాధనకు చేయాల్సిన పోరాట కార్యాచరణను ఉదృతం చేయాలని ఆయన అన్నారు. కాగా 42!! రిజర్వేషన్లపై దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీసీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా శాశ్వతంగా న్యాయపరమైన రక్షణ లభిస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఉద్యమాన్ని బలోపేతం చేసేలా కార్యాచరణ రూపొందిస్తుంది. రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా ఎన్నికలు నిర్వహించే విషయంలో ప్రభుత్వము సుముఖంగా లేదు. బీసీల నుంచి వ్యతిరేకత వస్తుందని వారికి ఇచ్చిన మాట నిలుపుకోకపోతే భవిష్యత్తులో రాజకీయ సమస్యలు ఉత్పన్నమవుతాయని ప్రభుత్వము భావిస్తుంది. ఈ క్రమంలో సమస్య పరిష్కారం అయిన తర్వాతే ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం , ప్రభుత్వము ముందు ఈ సమస్య సవాల్ గా మారింది. బిల్లు ఆమోదించాలని గల్లి నుంచి ఢిల్లీ దాకా ఆందోళనలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వము స్పందించలేదని పట్టనట్లుగా వివరించిందని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బిల్లు ఆమోదిస్తే సమస్య లేకుండా పోయేదని స్థానిక సంస్థల ఎన్నికలు అనుకున్న ప్రకారం గా జరిగేవని అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం కూడా 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ఆలోచనలో ఉంది. బీసీల రిజర్వేషన్ల పెంపుదల న్యాయ సమీక్షకు వెళుతుందని తెలిసిన కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ప్రభుత్వము వ్యవహరించడం సరైనది కాదని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ వైఖరిని తప్పుపడుతున్నారు. బీసీల రిజర్వేషన్లను కాంగ్రెస్ అపహాస్యం చేసిందని బిజెపి నేతలు అంటున్నారు. ఎక్కడ చూసినా రిజర్వేషన్, కోర్టు స్టే, ఎన్నికలు వాయిదా తదితర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి.

స్థానిక సంస్థల సమరానికి సన్నద్ధమైన నేతల ఆశలన్నీ అడి ఆశలు అయ్యాయి. పార్టీ శ్రేణులంతా అయోమయంలో పడడంతో ప్రభుత్వము సమస్యను అధిగమించే విషయంలో చర్చలు సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఆరు వారాలు ఆగాలా లేదా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలా అనే అంశంపై ఆలోచిస్తుంది. పాత రిజర్వేషన్ల ప్రకారం మాత్రం ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వము అంతగా మొగ్గు చూపటం లేదు.

బీసీ సంఘాలు కూడా ఈ విషయాన్ని అంగీకరించటం లేదు. ఇక జరగబోయే పరిణామాలను వివిధ పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు, బీసీ సంఘాల నేతలు ఆసక్తిగా గమనిస్తున్నారు.



### రామగుండం ఎయిర్‌పోర్ట్

# దిశగా మరో అడుగు

**(ఎఎఐ)కు ఫ్రీఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లింపు**

**గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ**

**రామగుండంలో ఎయిర్‌పోర్ట్ స్థాపన కొరకు తన పోరాటం**

**ఆగదు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త: రామగుండం ఎయిర్‌పోర్ట్ దిశగా మరో అడుగు పడిరదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రూ.40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ)కు ఫ్రీఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించిందని, ఇది రామగుండం ఎయిర్‌పోర్ట్ స్థాపన దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగని తెలిపారు. రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాల శాఖ (టిఆర్అండ్‌బి) ఆదేశాలు జారీ చేసిందని, పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో 591 ఎకరాల భూమిపై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కోరుకున్న రామగుండం ఎయిర్‌పోర్ట్ కల ఇప్పుడు సాకారం అవుతోందని, ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, సింగరేణి సిబ్బందికి, విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని, హైదరాబాద్‌కి గంటల కొద్ది ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని, ఇది మన ప్రాంతానికి నూతన ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను తెస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ, ఈ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రీఫిజిబిలిటీ స్టడీ పూర్తయిన తరువాత, సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ చేపడుతుందని, రామగుండంలో ఎయిర్‌పోర్ట్ స్థాపన కొరకు తన పోరాటం ఆగదని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

### ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని

# బలోపేతం చేయాలి

**సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి**

**ఐ సి సి పరిశీలకులు డా, నరేష్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి "సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సంగథన్ సృజన్ అభియాన్‌ను ప్రారంభించనున్నారు . జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డిసిసిలు) శక్తివంతం చేయడం మరియు కొత్త జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ స్థావరాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు బలోపేతం చేయడం ఈ ప్రచారం లక్ష్యంమని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా శనివారం టీపీసీసీ ఆర్గనైసర్, అబ్జర్వర్ గా తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి ఇటీవలే నియామకంలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. పార్టీని గ్రామ స్థాయి వరకు విస్తరించి, ప్రతి కార్యకర్తను చురుకుగా ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ అభియాన్ ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలలో టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ఎమ్మెల్సీ విఠల్, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణ, బి సీసీ విశ్వ ప్రసాద్ రావు, బాలేష్ గౌడ్, మల్లేష్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పిసిసి కోఆర్డినేటర్ శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పై తగ్గేది లేదు

**రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ.22,500 కోట్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం గ్రామం నందు గువ్వలగూడెం టూ ముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసున్నట్టు ఆయన చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు.గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం రూ.12 వేలకు పెంచినట్లు చెప్పారు. ఒకేసారి 9 రోజులలో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటి విడత అందిచినట్లు ఆయన చెప్పారు రాష్ట్రంలో రూ.22.500 వేల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వంను ప్రజలు ఆదరించి ప్రభుత్వంకు వెన్నంటి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, గూడవల్లి రాంబ్రహ్మం, వేగినాటి లక్ష్మీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా నాగేశ్వరరావు, పులిమి వీరారెడ్డి, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను తగ్గించి కాటన్ బ్యాగులు వాడాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద

### చిట్యాల ఘనంగా పోషణ మాస ఉత్సవాలు

**చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

క్యాన్సర్ మహమ్మారి ప్లాస్టిక్ ను నిషేధించి, కాటన్ బ్యాగులు, వాడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. మండల కేంద్రంలోని ఒకటవ అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఇత్తడి స్టీలు రాగి బాటిల్లను ఉపయోగించాలని సూచించారు. ఇండ్లలో కిచెన్ గార్డెన్ పేరిట తోటలు పెంచుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అలవాటుతోందని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడి చేసిన నీళ్లను చల్లార్చి తాగాలని అన్నారు. ఆకుకూరలను, ఊరగాయలను వ్యవసాయ పంటల్లో పండించి, తీసుకోవాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత ,ఆరోగ్యం, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో పాల్గొని రాణించాలని తెలిపారు. సమతుల్ ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులతో సెల్ ఫోన్ లో మాట్లాడరాదని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. గురువులు, తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం విద్యార్థినిలు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయినీలు చింతల సంధ్యారాణి, భాగ్యలక్ష్మి ్ర, ఉమా, కనకం సుజాత, భాగ్యమ్మ, అరుణ, రజిత, జ్యోతి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఏడాది పూర్తికావడంతో ఉపాధ్యాయుల స్వీట్ల పంపిణి

**చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ఉద్యోగంలో చేరి ఏడాది పూర్తి కావడంతో నూతన ఉపాధ్యాయులు శనివారం స్వీట్ల పంపిణి చేపట్టారు. డీఎస్సి 2024లో నియమితులైన నూతన ఉపాధ్యాయులు వారి యొక్క సర్వీసు ఏడాది పూర్తయింది. దీంతో మండలంలో పనిచేస్తున్న నూతన ఉపాధ్యాయులు స్థానిక ఎంఆర్సి కార్యాలయం వద్దకు చేరుకొని ఎంఈవో బైరి సరళ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అంతలోనే ఏడాది పూర్తయిందని వారంతా సీనియర్ ఉపాధ్యాయులతో కలిసి విద్యాప్రమాణాలు పెంపునకు కృషి చేయాలన్నారు. విధుల పట్ల అంకిత భావం సార్ధకత ఉంటేనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచుతూ మెరుగైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎ ంలు ప్రభాకర్‌రావు, పాపమ్మ, ఉపాధ్యాయులు బొమ్మెర సతీష్, జక్కుల సతీష్, అంబటి అక్షయ, వనిత, మహేష్, రాజు, పరమేశ్వర్, మధు బాబు, శ్వేతశ్రీలతో పాటు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# నేటి బాలికలే భావి భారత దీపికలు

## -సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్

**బయ్యారం,అక్టోబర్11,ప్రభాతవార్త:**

నేటి బాలికలే రేపటి భావి భారత దీపికలని సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్ అన్నారు. శనివారం ప్రపంచ బాలికా దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు, వారి నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకొ నేందుకు ప్రతియెటాత ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. బాలికల సాధికారత కోసం వారి ఆరోగ్యం, పోషకాహారం, చదువుపై ప్రభుత్వం, సమాజం, స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను ఏ దశలోనూ ప్రొత్సహించకూడదని, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చదువుకునే స్వేఛ్ఛ, నాణ్యమైన విద్య, నైపుణ్యాల బాలికలకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తును అభివృద్ధి పథంలో చూడగలమని తెలిపారు.

# శాస్త్రీయ పరిజ్ఞానం కోసం విహారయాత్ర

## ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య

**చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి విజ్ఞాన విహారయాత్ర చేపట్టినట్లు నైన్ పాక ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. పాఠశాలకు రెండవ శనివారం కావడంతో సెలవుల్లో విద్యార్థులను విజ్ఞాన విహారయాత్ర తీసుకువెళ్లాలని, తనతో పాటు ఉపాధ్యాయ బృందం నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మేరకు రెండవ శనివారం సుమారు 40 మంది విద్యార్థులను హైదరాబాదులో ని సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, సెక్రటేరియట్, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ లను విద్యార్థులచే సందర్శించి, పలు అంశాలను వివరించినట్లు చెప్పారు. అనేక చారిత్రాత్మక ప్రదేశాలను ప్రత్యక్షంగా విద్యార్థులు చూసి, ఎంతో పరిజ్ఞానాన్ని అనుభవ పూర్వకంగా తిలకించినట్లు చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో సంయుక్తంగా కలిసి ప్రతి తరగతిలో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసే ఉత్తమ విద్యను అందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఆకర్షణీయమైన తరగతి గదులతో పాటు, పాఠశాల ఆవరణలో ప్రకృతి అందాలను కనపరిచేలా తయారు చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం జిల్లా స్థాయి అధికారులు తోడ్పాటును అందించాలని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. విజ్ఞా విహారయాత్ర కు వెళ్లిన విద్యార్థులు తమ అనుభూతులను వ్యక్తం చేస్తూ, కేరింతలు కొడుతున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ గవాస్కర్, ఈక్రముద్దీన్, శ్యాంసుందర్, చిలక మారి సదానందం, హసీనా, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దిశ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమం పైన జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రాజేష్, దిశ క్లస్టర్ మేనేజర్ జ్యోతి, మారి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్‌పేట కాంగ్రెస్ నాయకుల సంతాపం

**చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి పరామర్శించి ఎమ్మెల్యే తల్లి మృతిపట్ల సంతాపం తెలిపారు.ఇటీవలే ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్ ఆధ్వర్యంలో వారు ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ పార్టీ నాయకులు చాపల మధూకర్, పెంతల రాజు, నిలిగొండ సూరయ్య, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, చెవ్వ మల్లయ్య, కూస కుమారస్వామి, రవి, రాజ్‌కుమార్, కేశపాక మల్లయ్య, వడ్డె రాజు, ముస్కు రాజు, చిట్టె రవి, రఘు, సాయిబాబా తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం భారీ నీటి పారదాల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బల్వంతపూర్‌లో యువకుడు ఆత్మహత్య

**మల్యాల , ప్రభాతవార్త:**

మల్యాల మండలం బలవంతపూర్ గ్రామానికి చెందిన తైదల సునీల్ (23) అనే యువకుడు శనివారం తమ వ్యవసాయ పొలానికి వెళ్లి అక్కడ పొలం రోడ్డు దగ్గర వేప చెట్టుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్టు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, సునీల్ మొబైల్ లో ఒక మహిళ నంబర్ నుండి పలుమార్లు ఫోన్ కాల్స్ ఉన్నాయని గుర్తించినట్లు, తన కుమారుడి మరణానికి కారక రాలు పై అనుమానం ఉందని విచారణ జరపాని మృతుడి తండ్రి తైదల లక్ష్మీ ్మర్నాజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని శివారులో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయి 108 సిబ్బంది అందించిన వివరాల మేరకు కారు ఆటో ఢీకొన్న సంఘటనలో మండల పరిధిలోని చిట్యాల పెల్లి గ్రామానికి చెందిన పలువురు గాయాలపాయల పాలైనట్లు తెలిపారు చిట్యాలపల్లి చెందిన కమలమ్మకు తీవ్రగాయాలు కాగా బద్దెన పల్లి లచ్చమ్మకు చెయ్యి విరిగింది గంగయ్య కు కాలు విరగగా పలువురు ప్రైవేటు వాహనాల్లో ఆసుపత్రికి వెళ్ళినట్లు సమాచారం క్షతగాత్రులను 180 సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తరలించి వైద్య సేవలను అందించారు 108 అంబులెన్స్ సిబ్బంది నల్లల కుమార్ మహేశులు ప్రథమ చికిత్స చేసుకుంటూ ఆసుపత్రి తరలించారు

# వ్యక్తి ఆత్మహత్య...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గడ్డం శ్రీధర్ (52) ఒంటి పై పెట్రోల్ పోసుకోని శుక్రవారం ఆత్మహత్య కు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... మృతుడు శ్రీధర్ గత కొంత కాలంగా పక్షపాతం వ్యాధితో బాధ పడుతుండేవాడని, శుక్రవారం వ్యవసాయ పనులకెళ్లిన మృతుని భార్య ఇంటికి వచ్చే సరికి ఇంట్లో లేకపోవడంతో తన అత్తను విచారించగా నాకు తెలియదనడంతో, శుక్రవారం సాయంత్రం నుండి వెతకడంతో శనివారం మా గుట్ట బోరు వద్ద గల పొదల్లో ఖాళీ పోయిన శవముతో ఉన్న వ్యక్తిని భార్య భర్తగా గుర్తించి, తనకున్న అనారోగ్య సమస్య కారణంగా జీవితం పై విరక్తి చెంది, ఒంటి పై పెట్రోల్ పోసుకోని ఆత్మహత్య కు పాల్పడ్డాడని భార్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.

# మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**చందుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త:**




చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహిళను ఇదే గ్రామానికి చెందిన కోటి అనిల్ పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని దాడి చేయగా అనిల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఇల్లు శుభ్రం చేసే వైపర్ పైపు తో కొట్టగా, ఎడమచేతోపాటు వీపులో తీవ్ర గాయాలు కాగా బాధితరాల ఫిర్యాదు మేరకు అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు.

# భీమారంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే చాడ

**భీమారం, ప్రభాతవార్త :**
భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని దేశాయిపేట గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాయిపేట గ్రామంలో సర్వేనెంబర్ 890, 804 సుమారుగా 339 ఎకరాల వ్యవసాయ భూమి, సర్వే నెంబర్ 437 రాజలింగంపేట గ్రామంలో 100 ఎకరాల భూమి సీతారామ ప్రాజెక్టు నష్టపరిహారం లో భాగంగా ఈ గ్రామాలలో వ్యవసాయ రైతుల భూమిని ఫారెస్ట్ వారికి అణ్యక్రాంతంగా అప్పగించడం సరికాదన్నారు. దాదాపు 71 మంది రైతులకు రైతు భీమా, రైతు భరోసా గత 6 సంవత్సరాల నుండి రావడం లేదని, వడ్లు అమ్మకాలు జరిగేటప్పుడు ఐకేపీ, పాక్స్ సెంటర్ లలో రైతులు వడ్లు అమ్మడానికి ఇబ్బందులు ఎదుర్కొటున్నారన్నారు. 5 గురి రైతులు కి రైతు భీమా వర్తించలేదని, రైతు కుటుంబాలు నష్ట పోయినారన్నారు.ఈ కార్యక్రమంలో



సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాధం, పంజాల శ్రీనివాస్, వెన్నసురేష్ కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు, సుతారి రాములు, ఈ. భూమయ్య, ఎండీ. మొక్రం, శాంతక్క, వెన్నం రాధ, అక్రమ్ కౌన్సిల్ సభ్యులు, భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి రాంబాబు, దేవదాస్ ప్రజా నాట్య మండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్ బొల్లె రాజయ్య, బట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతకు గోవిందారం గ్రామస్థుల చొరవ

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో రోడ్డు భద్రతను మెరుగు పరిచేందుకు గ్రామస్థులు, అధికారులు కలిసికట్టుగా కృషి చేశారు. పోచమ్మ గుడి ముందున్న ప్రమాదకరమైన మలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా, దృష్టికి ఆటంకంగా ఉన్న చెట్ల పొదలను తొలగించారు.మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు, గ్రామ కార్యదర్శి రవీందర్ సహకారంతో గ్రామస్తులు శనివారం రోజున జేసీబీ సాయంతో ఈ తొలగింపు ప్రక్రియను చేపట్టారు. రోడ్డు పక్కన పెరిగిన ఈ చెట్ల వల్ల ఇంతకు ముందు రోడ్డు సరిగా కనిపించేది కాదని, ఇప్పుడు స్పష్టంగా కనబడుతోందని గ్రామస్థులు, బాటసారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులకు చెప్పగానే తక్షణమే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గ్రామస్థులు చూపిన ఈ చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కూరి దేవయ్య, రాచర్ల తిరుపతి, శ్రీధర్, తోట పెద్ద అనిల్, దుంపేట తిరుపతి, పోతని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష వాదులంతా ఏకం కావాలి

**సిపిఐ రాష్టకార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.**




**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం జగిత్యాల జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని కామ్రేడ్ చింతకింది నరసయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగురవేసి ఘన నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ చింతకింది నరసయ్య త్యాగాలు నేటి తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. చేనేత కార్మికునిగా సోలాపూర్ లో పనిచేసి ఈ ప్రాంతంలో ఎర్రజెండాను స్థాపించి నా గొప్ప వ్యక్తి అని, ఆనాడు దొరలను ఎదిరించి, అనేకమైన ఆటుపోట్లను భరించి దున్నేవానికి భూమి కావాలని, కార్మికుల జీతాలు పెరగాలని అనేకమైన పోరాటాలు చేసి ప్రజాధరణ పొంది గ్రామానికి సర్పంచ్ గా సేవ చేసిన గొప్ప కామ్రేడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ కార్యదర్శి ఎండి ముక్రం, జిల్లా సహాయ కార్యదర్శి ఇనుగుర్తి భూమేశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అక్రమ్,ఎద్దండి. భూమయ్య ప్రజానాట్యమండలి ప్రెసిడెంట్ బొల్లె లక్ష్మణ్, అన్ని గ్రామాల కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాల కల్పించాలని ఎంఐఎం ధర్నా, రాస్తారోకో

**కోరుట్ల, ప్రభాతవార్త :**
కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్న కానీ అందులో అవసరమైన సదుపాయాలు లేవని, క్రిటికల్ కేర్ డాక్టర్లు, జనరల్ సర్జన్, వైద్యంలో ఉపయోగపడే ఆధునిక పరికరాలు లేనందున పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడిన, ఇతర మండలాలకు చెందిన ప్రజలు అత్యవసర సమయంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కోరుట్ల కు సంప్రదించినప్పుడు సరైన వైద్యం అందకపోవడం వలన చాలామంది ప్రజలు చనిపోవడం జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రి ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్న ఎలాంటి లాభం లేక పోతుందని, ప్రజలు అత్యవసర సమయంలో హాస్పిటల్లో వైద్య



సదుపాయాలు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యులను అందుబాటులో ఉంచాలని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అబ్దుల్ వాజిద్, మొహమ్మద్ నిజాముద్దీన్, అబ్దుల్ రహీం, మహమ్మద్ కలీం, కేసురేష్, అబ్దుల్ హఫీజ్ యూత్ ఐకాన్, మహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ సమీర్, మహమ్మద్ మొయినుద్దీన్, మొహమ్మద్ నాహీద్, మహమ్మద్ ఇసాక్, షేక్ అక్బర్, మొహమ్మద్ లాయఖ్, మహమ్మద్ ఫయాజ్, మొహమ్మద్ నొమాన్, షేక్ అస్లాం తదితరులు పాల్గొన్నారు

# యువకుని రక్తదానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**
మండలంలోని చిన్న మెట్ పల్లి గ్రామానికి చెందిన కల్లెడ రాజేశ్వరి జ్వరంతో బాధపడుతూ స్థానిక లలిత ఆసుపత్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఏ పాజిటివ్ ప్లేట్లెట్స్ కావాలని సూచించారు. రోగి కుటుంబ సభ్యులు నేస్తం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ను సంప్రదించగా నేస్తం గ్రూప్ సభ్యుడు అన్నం మహేష్ ఏ పాజిటివ్ ప్లేట్లెట్స్ అందించారు. రోగి ప్రాణాలు కాపాడిన రక్తదాత మహేష్ లను నేస్తం గ్రూప్ సభ్యులు, ఆసుపత్రి వైద్యులు, రోగి బంధువులు అభినందించారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..

**మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :**
మేడిపల్లి మండలం కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో బద్దం రాఘవ రెడ్డి కుమార్తె వివాహ శుభాకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొనగా, తమ సొంత ఇంటి కల నెరవేర్చి నందుకు సాయమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి,నరేషరెడ్డి ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, మేడిపల్లి మాజీ సర్పంచ్ బోంగోని రాజగౌడ్, నాయకులు శ్రీపతి దామోదర్ సల్మాన్, లాజర్, రాజన్న పాల్గొన్నారు.



# బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

**నల్గొండ టౌన్ అక్టోబర్ ॥. ప్రభాతవార్త:** ఈ నెల 14న జరిగే భీరాష్ట్ర వ్యాప్త బంద్ ఖి ను విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్ ఆవిష్కరణ



చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ..బిసిల 42 శాతం రిజర్వేషన్లపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 14న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా బిసి లోకం చేపట్టాలని గ్రామాల్లో సైతం ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు చట్ట సభలలో రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతి రేకంగా కొనసాగుతుంది అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్ని కలను ఆపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 56 శాతం బిసి ప్రజల హక్కులకు విఘాతం కలిగి స్తుందని, బీసిల ఆత్మగౌరవం దెబ్బతినడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

# పడిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభం

**చూసి చూడనట్లు అధికారుల యంత్రాంగం**

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ ॥** నడిల్గొండ జిల్లా కేతేపల్లి మండలం పరిధిలోని ఇనుపాముల గ్రామం నేషనల్ హైవే ఎన్ హెచ్ 65 రోడ్డు పనులు జరుగుతుండగా విద్యుత్ అధికారులు చూసే చూడనట్టు వ్యవ హరిస్తున్నారు, వర్షాకాలం రావడంతో వర్షాలు ఎక్కువ కురుస్తున్న సమయంలో చెరువు పక్కన ఆనుకొని ఉన్న విద్యుత్తు లైన్. చెరువు పక్కన ఉండటం వలన స్తంభము ఒరిగి పడిపోయే దశలో ఉన్నది, ఇటు వాహనదారులకు, రైతులకు వ్యవసాయ పనులు చేసుకుని వచ్చే సమయంలో ఎప్పుడు కూలిపోతుందో అనే భయము వెంటాడుతుంది, ఇటు రోడ్డు పనులు జరుగుతుండగా అధికారులు చూసి చూడనట్టు వ్యవ హరిస్తున్నారు, తక్షణమే విద్యుత్ అధికారులు ఒరిగిపోయే స్తంభాన్ని మరమ్మ తులు చేయించాలని ఇనుపాముల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీని తీసుకొచ్చి కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోకుండా బీసీలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి ్మ వెంకట నరసయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల పైన కపట ప్రేమ చూపిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకాలు ఆడుతుందని, చెల్లని జీవో ఇచ్చి బీసీ సమాజాన్ని మోసం చేస్తోంది కానీ రానున్న రోజులలో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ సమాజం తిరగబడుతుందన్నారు. ఖబర్దార్ 6 గ్యారెంటీలు 420 హామీల వలె బిసి రిజర్వేషన్



చేసి బిసి సమాజాన్ని మోసం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి కి రానున్న రోజులలో ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీ తమ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారితో కోర్టులో కేసు వేయించి స్థానిక ఎన్నికలను ఆపాలని చూస్తున్న రేవంత్ రెడ్డి వల్ల గ్రామాలలోని కార్యదర్శులు అప్పుల పాలై ఎవరికి చెప్పుకోవాలో తెలియని దీనా స్థితికి కారకుడైనడు రేవంత్ రెడ్డిరాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీలు రెండు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బీసీ బిల్లు ఆమోదం కాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లాలని చూస్తే బీసీ సమాజం చూస్తూ ఊరుకోదని రానున్న రోజులలో విడుతల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వల్లపు శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బంధారపు శ్రీనివాస్ గౌడ్, యాకూబ్ పాషా, యాదగిరి మాజీ సొసైటీ డైరెక్టర్లు మేకల కుమారస్వామి యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, ఉప్పు రాజు, లాదినేని ఎల్లయ్య, నాగుల్, మీరా, కోరే రాము, వడ్డే రాజశేఖర్, ముద్దంగుల రవి, ఊడుగుల రాజు యాదవ్, ముద్దంగుల సంపత్, అంగిరేకుల నాగరాజు యాదవ్, దున్నపోతుల సాయిలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం మా పోరాటం ఆగదు

**-యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ వెంకటపతి**

బయ్యారం, అక్టోబర్11, ప్రభాతవార్త:



బీసీల రిజర్వేషన్లు సాదించే వరకు మా పోరాటం ఆగదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడానికి ప్రధాన అడ్డంకి బీజెపి పార్టీ అని ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ సవరణ అవసరమని బిజెపి అందుకు సహకరించదని రాష్ట్ర గవర్నర్ కూడా ఇప్పటి వరకు ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారన్నారు. రిజర్వేషన్లపై బీసీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన 42శాతం రిజర్వేషన్ సాదించి తీరుతామని అన్నారు.

## ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**-కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక**

చిన్నగూడూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో గాడిపెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగిన 4వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్తులకు ప్రమాదాలు జరిగితే వారికి చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా 20వేలు మించలేదని తక్షణమే గౌడవృత్తి చేస్తున్న వారందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చిన్నగూడూరు మండల కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వేణు, సలహాదారు కొమురెల్లి, గౌరవ ఆహ్వానితులుగా నర్సయ్య, మండల కేజీకేఎస్ అధ్యక్షులుగా బత్తిని రమేష్, ఉపాధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గంధసిరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా గునిగంటి కృష్ణ, ఆర్గనైజర్‌గా వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌గౌడ్, సంపత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ముత్యం రంజిత్, కో కన్వీనర్లుగా జీవన్, రవీందర్, మహేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం ముగిళి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం, శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని పాలకులు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా కాంగ్రెస్ పార్టీ కుట్ర పూర్తింగా జీవో నెంబర్ 9 విడుదల చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, రేవూరి సురేందర్‌రెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, యాదగిరి సుధాకర్, తొగరు వెంకటేశ్వర్లు, మేర్గు రాంబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, గుండెకారి రవికుమార్, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, అక్బర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మద్యం టెండర్ల ధరఖాస్తులు

**-ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మద్యం టెండర్ల నోటిఫికేషన్‌లో భాగంగా జిల్లాలో ధరఖాస్తుల పరంపర కొనసాగుతుం దని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపపారు. ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎక్సైజ్ పరిధిలో శనివారం 21ధరఖాస్తులు వచ్చాయని మొత్తంగా 34ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తంగా ఇప్పటి వరకు 57ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సోమవారం నుండి పెద్దమొత్తంలో ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.

## బీసీ రిజర్వేషన్‌ల అమలులో ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్నె**

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత మాటలు చెబుతుందన్నారు. ఇది ముమ్మాటికి అమలు కాదన్నారు. అన్ని తెలిసినప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం 42 శాతంతోనే ఎన్నికలకు వెళ్లాలన్నారు. కేవలం ప్రభుత్వం వ్యతిరేక విధానాన్ని దారిమళ్లించేందుకే రిజర్వేషన్ల డ్రామా ఆడుతున్నారన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలువాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల నాయకులు తూటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, ములుక సాంబయ్య, గట్ల రాంబాబు, యూత్ అధ్యక్షుడు మంచోజు మనోజ్‌కుమార్, కార్యదర్శి గుర్రం రవి, కందికొండ విజయ్, మెడబోయిన కుమారస్వామి, నరేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలసిన బిజెపి నేత

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ సిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్ ను శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోక అందజేసి అభినందనలు తెలిపారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక ఎన్నికలు జరుపాలి

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లతోనే స్థానిక ఎన్నికలు జరుపాలని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజసాహెబ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను చట్ట సభల్లో కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేసి రాజ్యాంగంలోని 9వ శెడ్యూల్ చేర్చి చట్ట బద్దత కల్పిస్తే నేడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం చట్ట సభల్లో అవకాశం దక్కేదన్నారు. ఇందుకు విరుద్దంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు బీసీలకు రాష్ట్రంలో శాపంగా మారిందన్నారు. నాయకులు సింగతి మల్లికార్జున్, ఎల్లబోయిన రాజు, బుడిమె సురేందర్, కుమారస్వామి, గటికె కోటేశ్వర్, రవికుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్.

**మెట్ పల్లి కల్చరల్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యంతో చదువుపై మాత్రమే దృష్టి పెట్టి చదవాలని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆరపేట లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు.ఈసదస్సుకి ముఖ్య అతిథిగా హాజరు అయిన జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధి రోహించడానికి బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో చదువుని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. స్కూల్ లో కానీ, ఇంటి వద్ద కానీ ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా మౌనం వహించకుండా టీచర్స్ ద్వారా కానీ,పేరెంట్స్ ద్వారా కానీ పోలీసులును ఆశ్రయించాలని సూచించారు. అనంతరం బాలికలకు అండగా ఉన్న పోక్సో, ఇతర చట్టాల గూర్చి సీఐ అనిల్ కుమార్,ఎస్సై కిరణ్ కుమార్ లు విద్యార్థులకు అవగాహనా కల్పించారు.అనంతరం జడ్జి అరుణ్ కుమార్ పాఠశాల లోని తరగతి గదుల్ని,వంట గదిని, స్టోర్ రూమ్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,ప్రిన్సిపాల్ డి. మాధురి,వైస్ ప్రిన్సిపాల్స్ మీనాక్షి , శ్యామల,న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య,గజేల్లి రాందాస్, పడిగేల శ్రీనివాస్,ఒగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్,కాజీపేట స్రవంతి, మగ్గిడి నర్సయ్య,రాజేష్, రాజశేఖర్,నవీన్, పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.




# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 11



కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అవలంబిస్తున్న అలసత్వపు చర్యలపై, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన రైతులతో మాట్లా డారు. అనంతరం మీడియాతో మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖపు చర్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వానా కాలంలో పండిన వంటను కొనుగోలు చేసే చర్యలు ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకోలేదు.మంత్రులకు, ఎమ్మెల్యే లకు అధికారుల మధ్య సఖ్యత లేదు.సీఎం రేవంత్ రెడ్డి రైతులను, వారి అవసరాలను గాలికి వదిలేశారు.సీఎం ఇప్పటి వరకు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తామని, కొనుగోలు వేగంగా జరపాలని, కొనుగోలు చేయడానికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని రివ్యూలు చేసిన దాఖలాలు లేవు.కేసీఆర్ హయాంలో పంట చేతికి రాగానే అధికారులు, మిల్లర్లు కలిసి రివ్యూ మీటింగులు నిర్వహించి, సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేవాళ్లం.రైతు పంట కాపాడేందుకు అప్పుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకునేది కానీ ఇప్పుడు ఆ సమన్వయం, ఆ శ్రద్ధ కనిపించడం లేదు.అలాగే కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా తెలంగాణ రైతుకు గౌరవం దక్కింది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉండేవాళ్లు కానీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతు ఆందోళనలో ఉన్నాడు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న చర్యలతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏండ్లు వెనక్కి వెళ్లింది.కేసీఆర్ హయంలో దేశానికి అన్నం పెట్టిన ఘనత తెలంగాణ రైతన్నలది.నేడు రైతుల శ్రమను కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు.కేసీఆర్ చేసిన దానికంటే గొప్పగా చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ నాయకులు నేడు రైతులను నట్టేటా ముంచారు. బిసిలకు 42!! రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అనేది తేట తెల్లమయి పోయింది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నాటి నుండి చేసింది ఏమిలేక ఎన్నికలు పెట్టే పరిస్థితిలో కూడా లేదు.22 నెలలు గడుస్తున్నా గ్రామాలకు సర్పంచ్లు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికార దాహంతో పాలనను గాలికి వదిలేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన మరింత పోరాటం చేస్తాం అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారా వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైదిరెడ్డి, ఇనుపాముల మాజీ సర్పంచ్ జాల వెంకటరెడ్డి, బొబ్బిలి సురేష్, సత్యనారాయణ గౌడ్, పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

జిల్లా ఉపాధ్యక్షుడు పానుగుల్ల అచ్చాలు



**చిట్యాల రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఈ నెల 20న చిట్యాల మండల కేంద్రంలో జరుగనున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానుగుల్ల అచ్చాలు పిలుపునిచ్చారు. శనివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జిల్లా మహాసభల సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆయన విడుదల చేసి మాట్లాడారు. కల్లుగీత కార్పోరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఉచితంగా ఇవ్వాలని, తాటి, ఈత, ఖర్జూర హైబ్రిడ్ మొక్కలను ఉచితంగా ఇచ్చి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే విస్తృతంగా ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పి, గౌడ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి పేరిట తాటి, ఈత చెట్లు నరికేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని సూచించారు. అర్హులైన వారందరికి సభ్యత్వం, గుర్తింపు కార్డులు కొత్త జిల్లా పేర్లతో అందజేయాలని, వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ. 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ. లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానం తక్షణమే రద్దుచేసి, చనిపోయిన వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. బెల్టు షాపులను తక్షణమే తొలగించి, మద్యనిషేధం దశలవారిగా అమలు చేయాలని, వారానికి రెండు రోజులు లిక్కర్ డ్రైడేగా ప్రకటించాలని ఆయన సూచించారు. గీత కార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడు యం.వి. రమణ, ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు లతో పాటు పలువురు నాయ కులు హాజరు కానున్నారని, జిల్లాలోని గీత కార్మికులు, నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బొడిగె అంజయ్య గౌడ్, బొడిగె బక్కశెట్టి, కొయగూర నర్సింహా, బొడిగె బాలరాజు, బత్తుల నర్సింహ, దోర్నాల రామచంద్రం, బొడిగె ప్రభాకర్, రత్నం శంకరయ్య, కొయగూర వెంకటేష్, బొడిగె శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటు చోరీపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ఓటు చోరీ ప్రధాని మాకొద్దు,ఓటు చోరీపై కాంగ్రెస్ నాయకులు శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డులలో ఓటు చోరీపై సంతకాల సేకరణ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి భవన్ లో మాట్లాడుతూ.. ఓట్ల చోరీతేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారని ఓట్ల చోరీ గనుక జరగకుంటే ఆమాత్రం సీట్లు కూడా వచ్చేవి కావని పేర్కొన్నారు. రాబోయే ఎలక్షన్లో ప్రధాని ని గద్దె దించడమే దేశ ప్రజల లక్ష్యమని సూచించారు. మోదీకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి పార్టీ అక్రమంగా దేశంలో ఓట్ల చోరి చేసి అధికారంలోకి వచ్చిందని తక్షణమే ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మెట్పల్లి పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ ముకిమ్, నాయకులు పూదరి నర్సాగౌడ్, జాకీర్, పుల్ల రాజా గౌడ్, బుర్ర మహేందర్,ఎల్లేష్,జాజాల రాజగోపాల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## మొరం రవాణా అడ్డుకుంటున్నారని.. మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు బైటాయింపు



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పర్మిషన్ ద్వారా మొరం రవాణా చేస్తున్నా మొరం రవాణా అడ్డుకుంటున్నారని ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్ లు పట్టణంలో ఓ మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు శనివారం ధర్నాకు దిగి నిరసన తెలిపిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..పట్టణ శివారులో నుండి అన్ని రకాలుగా పర్మిషన్ పత్రాలతో మొరం తరలిస్తున్నా,మాజీ కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి అడ్డుకుని మా జీవనోపాధి మీద దెబ్బతీస్తున్నారని ఆయన ఇంటి ముందు నిరసనకు దిగారు.మొరం రవాణాకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించి లీగల్ గా తరలిస్తున్నామని చెప్పినా వినకుండా మొరం తరలించాలంటే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ట్రాక్టర్ యజమానులు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నిరసన చేస్తున్న వారిని అక్కడినుండి పంపించడం జరిగింది.ఈవిషయమై మాజీ కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ..రాత్రి వేళల్లో పట్టణ శివారులో గుండు గుట్ట నుండి అక్రమ మొరం రవాణా చేస్తున్నారని గుట్ట ప్రాంతంలో గల వ్యవసాయ భూముల రైతులు అందరం కలిసి అధికారులకు పిర్యాదు చేశామని,ఎవరిపై వ్యక్తిగతంగా పిర్యాదు చేయలేమని,వీరంతా నాపై కక్ష గట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.నా ఇంటి ముందు నిరసన చేసి,అసత్య ప్రచారం చేసిన విషయమై పోలీసులకు పిర్యాదు చేసినట్లు బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణకు ప్రజలకు బాకీ పడ్డది బి ఆర్ ఎస్

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణకు శాంతాడు అంతా బాకీ పడ్డది గత బి ఆర్ ఎస్ పార్టీ అని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉనికిని కోల్పోతున్నామని కల్వకుంట్ల కుటుంబం, బాకీ కార్డుల విడుదల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల 50 వేల కోట్ల అప్పులు చేసి, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బాకీ పడ్డదని విమర్శించారు. గాలిలో మేడలు చూపించే మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, మహిళలకు పావలా వడ్డీ, ఇంటికో ఉద్యోగం వంటి ఎన్నో బాకీలు బిఆర్ఎస్ బాకీ చేసిందన్నారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయలేక రాష్ట్ర ప్రజలకు బాకీ పడిందన్నారు. 22



నెలల రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి , సంక్షేమ రెండు సమపాలనల తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రజల్లోకి అందించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, వెంగళ లక్షీ ్మ నరసయ్య, నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వాటర్ మెన్ మృతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వాటర్ మెన్ మృతి చెందిన సంఘటన శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీకి చెందిన తుమ్మల రమేష్ (40) స్థానిక మేజర్ గ్రామపంచాయతీ నందు వాటర్ మెన్ గా పనిచేస్తున్నాడు. గ్రామంలో మంచినీళ్లు రావడంలేదని పంచాయతీ సిబ్బందితో కలిసి స్థానిక వెంకటాద్రి చెరువు నందు బోరు మోటారు మరమ్మతు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండి చెరువు నీటిలో ఉన్న మోటారు బాగు చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. మృత కుటుంబానికి పంచాయతీ పక్షాన నష్టపరిహారము అందించి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని భార్య లతతో పాటు కుటుంబీకులు మృతదేహం వద్ద బోరుణ విలపించారు. హామీ ఇచ్చేంతవరకు శవాన్ని పంపేది లేదని తేల్చి చెప్పారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, డిఎల్పిఓ వీరభద్రయ్య సంఘటన స్థలానికి చేరుకొని వారిని శాంతింప చేశారు. ప్రభుత్వానికి నివేదించి ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా ప్రయత్నిస్తానని వారికి వివరించారు. చివరికి



కుటుంబీకులు శాంతించగా శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:ప్రమాదవశాత్తు మృతి చెందిన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ వాటర్ మెన్ తుమ్మల రమేష్ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. శనివారము స్థానిక పంచాయతీకి చెందిన వాటర్ మెన్ రమేష్ చెరువు నందు మోటార్ దింపే క్రమంలో ప్రమాదవశాత్తు మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి కుటుంబీకులను ఓదార్చారు. అధికారులు నష్టపరిహారము ప్రకటించే వరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపేది లేదని కుటుంబీకులు తేల్చి చెప్పారు. జరిగిన సంఘటన ప్రభుత్వానికి వివరించి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని మృత్యుంజయం వారికి వివరించడంతో కుటుంబీకులు శాంతించారు. అదేవిధంగా మృత కుటుంబానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పక్షాన ఆర్థిక సహాయం అందెందుకు కృషి చేస్తామని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు గంట అశోక్, పాప గారి వెంకటస్వామి గౌడ్ కుటుంబీకులకు భరోసా కల్పించారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో శనివారము గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామం తో పాటు పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వము రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తుందని, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్ఓ రామకృష్ణ లతోపాటు డి సి ఓ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## సీజేఐ పై దాడికి నిరసనగా గంభీరావుపేట బంద్



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి నిరసిస్తూ శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో తలపెట్టిన బంద్ విజయవంతమైంది. మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో బంద్ నిర్వహింపజేశారు. ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బంద్ పాటింపజేసిన జిల్లా కో కన్వీనర్ ఎగదండి స్వామి, మల్యాల రాజ్వీర్, ఏడ బోయిన రాజు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, అధ్యక్షులు లక్కం బాబు, గన్నె నాగరాజు, బార ధనరాజ్, బండమీది దేవయ్య, టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుంది.

*సూర్యాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల,సంఘం,నిలిపివేసినందున ఈనెల 13 సోమవారం న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తంప్రజావాణిలో,దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.




## న్యాయవాది రాకేష్ కిషోర్ పై చర్యలు తీసుకోవాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై చర్యలు చేపట్టాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ రాకేష్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ దాడికి నిరసనగా ఈ 13న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చెప్పడతామని పేర్కొన్నారు.కావున మండల కమిటీ నాయకులు,సీనియర్ నాయకులు అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు,మంద రాజు,మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్,సీనియర్ నాయకులు కాసుపాక శంకర్,సావనపెల్లి ప్రభాకర్,కాసుపాక రమేష్,సావనపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్ టైల్ పార్క్ లో అగ్నిప్రమాదం

*..సుమారు 10 లక్షల ఆస్తి నష్టం*



*..తంగళ్ళపల్లి, ప్రభాతవార్త*

తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ సుభాష్ టెక్స్ టైల్స్ పవర్ లూమ్ గోదాంలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే పవర్లూమ్ గోదాంలో ఉన్న రెండు మిషన్ లకు షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకున్నాయి.ఈ అగ్ని ప్రమాదంలో కళ్యాడపు సుభాష్ కు చెందిన రెండు మిషన్ లు కాలిపోవడంతో సుమారు పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది.సమయానికి సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది,పోలీసులు చేరుకొని మంటలను ఆర్పి పెద్ద ప్రమాదం సంభవించకుండా మంటలను అదుపు చేశారు.

## ఈతకు వెళ్లి వ్యక్తి మృతి.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామంలో ఈతకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన లాల రాజు అనే వ్యక్తి గ్రామంలోని మానేరు చెక్ డ్యామ్ వద్ద ఉదయం ఈతకు వెళ్లి నీటిలో మునిగి గల్లంతయ్యాడు. గల్లంతయిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం లాల రాజు డెడ్ బాడీ లభ్యమయింది.గాలింపు చర్యలను ఎస్సై ఉపేందర్ చారి దగ్గరుండి పర్యవేక్షి ంచారు.మృతుడు రాజుకు భార్య రజిత,ఇద్దరు కొడుకులు వేణు,విష్ణు ఉన్నారు.రాజు ఈత కు వెళ్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానికులు కోరారు.

# వైభవోపేతంగా రాజన్న ఉత్సవమూర్తుల పల్లకి సేవ

- భీమేశ్వర స్వామి ఆలయంలో లాంఛనంగా అర్జిత సేవలు ప్రారంభం
- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, (ప్రభాతవార్త):







వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజన్న ఆలయం నుంచి ఉత్స్వ మూర్తుల పల్లకి సేవల వైభవోపేతంగా జరిగింది. రాజన్న ఆలయం నుంచి బీమేశ్వర స్వామి ఆలయం వరకు ఈ పల్లకి సేవ చేపట్టారు. ఈ పల్లకి సేవలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం శ్రీ బీమేశ్వర స్వామి దేవాలయంలో లాంఛనంగా అర్జిత సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ బీమేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం బీమేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా ఆలయానికి వచ్చే భక్తులకు బీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వేద పండితులు, బ్రాహ్మణులు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రూ.42కోట్లతో రోడ్డు వెడల్పు, రూ.76కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని అన్నారు. శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి శృంగేరి పీఠాధిపతి వారి అనుమతి, సలహాలు, సూచనలు తీసుకొని ఆలయ విస్తరణ చేపడుతున్నామని అన్నారు. రాజన్న ఆలయంలో పనులు జరుగుతున్న నేపథ్యంలో స్వామివారికి ఏకాంత సేవలు యథావిధిగా జరుగుతాయని తెలిపారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు బీమేశ్వర స్వామి ఆలయంలో దర్శనాలు, అర్జిత సేవలు కల్పిస్తున్నామని అన్నారు. రానున్న మరో వంద సంవత్సరాలు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి శర్మ వేములవాడ రానున్నారన్నారు.

## జగిత్యాల వార్త

## వృద్ధుల్లో మనోనిబ్బరం నింపేందుకు అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వృద్ధుల్లో మనో నిబ్బరం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణపిల్లల బాధ్యత అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. రాష్ట్రం లో వృద్ధులు ఎక్కడ ఆత్మ హత్యలు చేసుకున్నా వెంటనే విచారణ జరిపించాలన్నారు. తల్లిదండ్రులైన వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా పిల్లలు బాధ్యత వహించాల న్నారు. స్వంత ఇంటిలో నుంచి గెంటి వేయడం, వృద్ధులను వసతి గృహాల్లో, అనాధ శరణాలయాల్లో చేర్పించడం, ఆస్తులను బలవంతంగా, మాయ మాటలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని కూడా పోషించక పోవడం తోనే తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని వాటి నివారణకు సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర సింహా రావు సూచనల్లో రాష్ట్ర వ్యాప్తముగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామన్నారు. వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మానసిక వైద్యులను నియమించాలని కోరారు. ఈ సదస్సులో మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారులు పీ. సీ. హన్మంత్ రెడ్డి, విఠల్, పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమాచారి, కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, కరుణ తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో అసిఫా బాద్, మంచిర్యాల టీపీసీసీ అర్గనైజర్, అబ్జర్వర్‌గా తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడు వాల జ్యోతికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అవకాశం కల్పించి నందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో పాటు, పార్టీ బలోపేతం చేసేందుకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లా అండర్ 17 వాలీబాల్ జట్టుకు ఎంపికైన చలిగల్ విద్యార్థి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గమ్య అండర్ 17 బాలికల వాలీ బాల్ జట్టుకు గౌతమ్ బాలుర వాలీబాల్ జట్టుకు స్టాండ్ బైగా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు సిరిసిల్ల జిల్లా కొదురు పాకలో జరగనున్న ఉమ్మడి జిల్లా పోటీలలో పాల్గొనే జగిత్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారనీ వీరు ఇటీవల ముగిసిన జగిత్యాల జిల్లా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో ఎంపికయ్యారని తెలిపారు ఎంపికైన క్రీడాకారులను పిడి వెంకటలక్ష్మిని ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి, ఏఎంసీ చైర్మన్ నీరటి సుకన్య ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన, ఆత్మనిర్భర్ భారత్

-పప్పు ధాన్యాల మిషన్ ఆవిష్కరణ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన, ఆత్మనిర్భర్ భారత్ పప్పు ధాన్యాల మిషన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి చేతుల మీదగా శనివారం రోజున ప్రారంభమైన సందర్భంగా జగిత్యాల మండలం రూరల్ పొలాస రైతు వేదిక ఎఫ్ పి ఓ ఎస్ ఆధ్వర్యంలో అల్లీపూర్, ఇబ్రహీంపట్నం పెగడపల్లి ప్రాంతాలలో రైతులు ప్రత్యక్ష ప్రసారంగా వీక్షి ంచారు ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యవసాయ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణాధికారులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పప్పుధాన్యాల ఉత్పత్తి పెంపుతో పాటు, రైతులు ఆర్థికంగా బలపడే దిశగా ఈ కార్యక్రమాలు మైలురాయిగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.

## పోల్ ఇన్సులేటర్ చెడిపోవడంతో చెరువులో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ లైన్ పునరుద్ధరణ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో రైతుల పొలాలకు కుంట చెరువులో గల విద్యుత్ పోల్ పైన ఇన్సులేటర్ చెడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది ఇట్టి విషయాన్ని రైతులు విద్యుత్ లైన్మెన్ రాజలింగు దృష్టికి తీసుకురాగా నీటిలో మునిగి ఉన్న పోల్ వద్దకు వెళ్ల డానికి వేరే దారి లేకపోవడంతో లైన్ మెన్ రాజలింగు ఆధ్వర్యంలో అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ, విలేజ్ హెల్పర్ ముని చెరువులో ఈదుకుంటూ వెళ్లి పోల్ ఇన్సులేటర్ కు మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు విద్యుత్ పునరుద్ధరణ కోసం సాహసం చేసిన విద్యుత్ అధికారులను, సిబ్బందిని అంతర్గాం గ్రామస్థులు, రైతులు అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతపై సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు పరశురామ్ మహిపాల్ మల్లిక్ తేజ రాజేందర్ ప్రవీణ్ సురేష్ అశోక్ ప్రకాష్ రమేష్ రాజ్ కుమార్ పరిసరాల పరిశుభ్రత పై కళా ప్రదర్శన నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది విడిసిసి చైర్మన్ సందీప్ రావు కారోబార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి బిఆర్ఎస్ అభ్యర్థి రేసులో తడగొండ సంతోష్

ప్రభాతవార్త, పెగడపల్లి:




పెగడపల్లి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని బిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థి రేసులో ఉన్న తడగొండ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మా ట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒరగంటి రమణరావు బలపరుస్తున్న అభ్యర్థిగా గ్రామ యు వతకు అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజల ఆశీ ర్వాదంతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి తోడ్పడతానన్నా రు.

## ధన్ ధాన్యకృషి యోజన పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాలతో రూపొందించిన



ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన వందజిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుండి వర్చువల్‌గా భారతదేశ



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ, అనుబంధశాఖ అధికారులు, పాక్స్ చైర్మన్, సీఈఓ, సంఘసభ్యులు, ఆయిల్‌ఫెడ్ అధికారులు, ఐకేపీ మహిళలు, అన్ని మండలాల నుండి రైతులు వీక్షించారు.

## డీసీసీ అధ్యక్ష ఎన్నికకు కసరత్తు..

### - పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్లు

*జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లాశాఖ అధ్యక్షుల ఎన్నికకోసం అధిష్ఠానం శనివారం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి.అవేజ్, శ్రీకాంత్‌యాదవ్, జువ్వాడి ఇంద్ర పాల్గొని దరఖాస్తు ఫారంను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజలద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈస్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతిజిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లాఅధ్యక్ష పదవికి ఆసక్తిగల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కూడా అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## చిగురుమామిడి ఎస్సై గా కొప్పుల స్వాతి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా కొప్పుల స్వాతి శుక్రవారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయికృష్ణ వ్యక్తిగత సెలవులపై వెళ్లిన కారణంగా ఇంచార్జి ఎస్సై గా స్వాతి బదిలీపై చిగురుమామిడి కి వచ్చినట్లు తెలిసింది. గతం లో వీరు మానకొండూర్ మండలం ఎస్సైగా పనిచేసి తాత్కాలిక ఇంచార్జి ఎస్సై గా చిగురుమామిడి కి వచ్చినట్లు సమాచారం. శనివారం రోజున నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా పలు వాహనదారులకు పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలకు కారకులు కావద్దని ఎస్సై హెచ్చరించారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వారకళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా అత్యంత వైభవంగా అర్చకులు వారకళ్యాణాన్ని ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి




భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వచనాలతోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం హన్మకొండ వాస్తవ్యులైన నాగేశ్వర్‌రావు- విజయలక్ష్మీ దంపతులు రూ. 25వేలు విరాళం అందించగా, చిల్పూర్ వాస్తవ్యులు బోల్లాం శివశంకరయ్య–నాగేంద్రమ్మ, అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన సిహెచ్.నాగేశ్వర్– ఉమారాణి, వలబోజు వెంకటేశ్వర్లు – పద్మావతి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు బోర్డుచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తల మండలిసభ్యులు గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, గోలిరాజశేఖర్, సూపరింటెండెంట్ వెంకటయ్య, ముఖ్యఅర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ ఎగిరేది తెలంగాణ జెండానే...

*రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

తెలంగాణలో మళ్లీ ఎగిరేది తెలంగాణ జెండా అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ సర్పంచ్ శివరాత్రి




కొమురయ్య ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రాజయ్య, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కేవలం కె.సి.ఆర్ నాయకత్వంలోనే సాధ్యం అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన యువత బీఆర్ ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం ఆనందదాయకం అన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో మీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ లో ఘనంగా వరల్డ్ ఎక్స్ పో 2025

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, అల్ఫోర్స్ వరల్డ్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు సామాజిక అవగాహన పెంపొందించడం





లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికి తీయడానికై ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు పరచడమే కాకుండా విశేషంగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. చాలామందికి ప్రపంచంలోని దేశాల గురించి అవగాహన ఉండకపోవడం చాలా విచారకరమని అన్నారు.విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని దేశాలలో అమలుపరుస్తున్నటువంటి విద్యా విధానాలు, రాజకీయ పద్ధతులు, బోధనా పద్ధతులు ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల గురించి చాలా చక్కగా వర్ణించడం జరిగినదని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మన ప్రపంచం మన అద్భుతం మన జీవితం నాటిక చాలా ఆసక్తికరంచింది.ప్రాంగణంలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరించారు. భారతదేశం, అమెరికా, రష్యా జపాన్, దుబాయ్, పారిస్, లండన్, చైనా, తదితర దేశాల గురించి ఆలోచింప చేసే విధంగా విద్యార్థులు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులం పేరెంట్స్ కమిటీ రద్దు..

### సర్క్యులర్ జారీ చేసిన ఇంచార్జి ప్రిన్సిపాల్

*మానకొండూర్: ప్రభాతవార్త:*

మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 202526 సంవత్సరానికి ఏర్పాటైన పేరెంట్స్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ జగన్నాథం సర్క్యులర్ జారీ చేశారు.శనివారం గురుకులంలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఉండగా,విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులంకు చేరుకున్నారు.హాస్టల్ లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించేందుకు తల్లిదండ్రులు సమాయత్తం అవుతుండగానే ఇంచార్జి ప్రిన్సిపాల్ పేరెంట్స్ కమిటీని రద్దు చేస్తున్నట్లు మైకులో తెలియజేశారు.కమిటీతో గురుకుల పాఠశాలకు ఎలాంటి ఉపయోగం లేదని,పేరెంట్స్ కమిటీతో పాఠశాలకు సాన్నిహిత్యం తగ్గిందని సర్క్యులర్లో పేర్కొన్నారు.కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు.సర్క్యులర్ లో పేరెంట్స్ కమిటీ చైర్మన్,మరో ఇద్దరు కమిటీ సభ్యులు సంతకాలు చేశారు.కమిటీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో పేరెంట్స్ వెళ్లిపోయారు.కమిటీని రద్దు పేరెంట్స్ కమిటీని రద్దు చేసే అధికారం ఇంచార్జి ప్రిన్సిపాల్ కు లేదని కమిటీలోని కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.



# ఎంపి ఈటలపై వ్యక్తిగత ఆరోపణలు సరికావు.. మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో అనేక రాజకీయ పార్టీలు ఉంటాయి. ఎవరి అభిప్రాయాలు వారివి.. ఎవరి మనోభావాలు వారివి.. హుజురాబాద్ ప్రాంతంలో 2004 నుండి 2025వరకు బాధ్యత గల ప్రజాప్రతినిధిగా తెలంగాణ పోరాటం మొదలుకుని, నేటి వరకు అన్ని వర్గాల ప్రజల సహాకారంతో తనవంతు పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ టికెట్లు మేమే ఇస్తామని ఆయన జవాబు ఇవ్వడం తప్పుకాదని, దీనిపై కొందరు నేతలు ఈటలపై వ్యక్తిగత అరోపణలు చేయడం సరికాదని, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీరాం శ్యాం కరీనంనగర్ జిల్లా ఫిషరీస్ మాజీ చైర్మన్ బోయిని నారయణ, మహేష్ వెంకటేష్, రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఏ పార్టీకైన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాత్రమే భిఫారంలు ఇస్తారని ఆ అధ్యక్షునికి ఇక్కడ పార్టీ కోసం పనిచేసిన సమర్థులైన వ్యక్తుల పేర్లను ఇవ్వవల్సి ఉంటుందన్నారు. ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడిన అంశం బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేసినప్పటికి కొందరు దానిలో దందార్థాలు తీయడం సరికాదన్నారు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా మాట్లాడిన అంశాన్ని కేవలం వ్యక్తిగత మాటలేనని ప్రచారం చేయడం ఆవేదన కల్గించిందని శ్రీరాం శ్యాం ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ రెండు వర్గాలుగా విభజిస్తూ పార్టీ ఎదుగుదల లేకుండా కొందరు అడ్డుపడుతున్నారని, ఇది వకేవలం సమన్వయలోపం వల్లనే జరుగుతుందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే బిజెపి పార్టీకి మేలు జరుగుతుందని శ్యాం తన ప్రకటనలో పేర్కొన్నారు.



# మాజీ మంత్రి.. ప్రస్తుత ఎంపి ఈటల రాజేందర్‌పై.. బిఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి..

## బిసి రిజర్వేషన్‌లపై ముసలికన్నీరు వద్దు.. బిల్లును పార్లమెంట్‌లో అమోదింపచేయ్.. బిఆర్ఎస్ నేతల డిమాండ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకుని బిసి రిజర్వేషన్‌లపై తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆగమాగంచేస్తున్నారని, ఈటల రాజేందర్ నిజంగా బిసి బిడ్డ అయితే ఇంత కాలంగా బిసిల కోసం మీరు చేసిన త్యాగాలు ఎమిటి..? రిజర్వేషన్‌లపై హుజురాబాద్‌లో మీరు ఎందుకు ముసలి కన్నీరు కారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల తీరు చూస్తుంటే ప్రజల పక్కదారి పట్టించడానికి " నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా.." అన్నట్లుగా ఈటల రాజేందర్ వ్యవహారశైలి ఉందని బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జవ్వాజి కుమార్ (జెకె), ఇల్లంకుంట మాజీ ఎంపిటిసి విజయ్‌కుమార్, హుజురాబాద్ మాజీ వైస్ ఎంపిపి బండి రమేష్, వీణవంక మండల టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి మహేష్ గౌడ్‌లు వేరు వేరు ప్రకటనలో ఈటల రాజేందర్ హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌పై అందులో 42శాతం రిజర్వేషన్‌లపై ఈటల రాజేందర్‌కు చిత్తశుద్ధి లేదంటూ బిఆర్ఎస్ నేతలు ఒక్కసారిగా ముప్పెట దాడి చేసారు. ఈటల రాజేందర్ బిసి బిడ్డ అయి ఉండి, రిజర్వేషన్‌ల కోసం రాష్ట్రంలో ఇంత గలాబా జరుగుతుంటే.. ఆయన భారతీయ జనతా పార్టీ తరుపున బిసిలకు చేసిన సేవ ఎంటని, నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని వారు తమ ప్రకటనలో దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42శాతం బిసి బిల్లు చేసి పంపిస్తే.. బిజెపి పార్లమెంట్ సభ్యునిగా ఈ రాష్ట్ర బిసిల కోసం ఢిల్లీలో మీరు ఏం సహాయం చేసారని బిఆర్ఎస్ నేతలు వేరు వేరు ప్రకటనలో ప్రశ్నించారు. ఈటల రాజేందర్ హుజురాబాద్‌కు వచ్చి అసలు సిసలైన బిసిల పొట్టకొట్టారని, సంపూన్నుడైన ఈటల రాజేందర్ నువ్వు నిజమైన బిసిల పక్షపాతివైతే.. బిసిలకు మీరు చేస్తున్న సేవలేంటి..? ఎంతమంది బిసిలను 25ఎళ్లలో రాష్ట్రస్థాయి నేతలను చేసావు..? అంటూ వారు ప్రశ్నించారు. మొదటి నుండి ఈటల రాజేందర్ బిసిలను నోటితో పొగుడుతూ, నోసటితో వెక్కిరించడం అంటే ఇదే కదా అని వారు ప్రశ్నించారు. బిసిల పేరు చెప్పుకుని ఇప్పటికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా అన్ని పదువులు పొందావు. నీకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు నువ్వు ఏం చేసావు అంటూ ప్రశ్నించారు. హుజురాబాద్ గడ్డపై నీకు మమకారం ఉంటే ఇక్కడి ప్రజలపై విశ్వాసం ఉంటే గజ్వేల్ నుండి ఎందుకు పోటి చేసావో అని జవ్వాజి కుమార్, విజయ్‌కుమార్, బండి రమేష్, మహేష్ గౌడ్‌లు ఈటలను సూటిగా ప్రశ్నించారు. భారతీయ జనాతా పార్టీలో పట్టుంటే కరీంనగర్ పార్లమెంట్ టికెట్ ఎందుకు తెచ్చుకోలేదని హుజురబాద్ ప్రజలను వదిలిపెట్టి మల్కాజ్‌గిరి నుండి టికెట్ తెచ్చుకున్న ఈటల రాజేందర్. అక్కడ గెలుపొంది రెండు సంవత్సరాలలోపే అక్కడి ప్రజలు నీపై విరక్తి చెందడంతో మళ్లి హుజురాబాద్‌కు బాటలు పట్టావని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా దుయ్యబట్టారు. అనాడు మంత్రిగా ఉంటూ, నీ కోళ్ల ఫారంల కోసం, దలితుల భూములను కబ్జా చేసి, వారి పొట్ట కొట్టడంతో బిఆర్ఎస్ నేత కేసిఆర్ నిన్ను పార్టీ నుండి బహిష్కరించి, నీపై కేసులు పెట్టడం నిజంకాదా..? అని బిఆర్ఎస్ నేతలు పలు ఆరోపణలు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గలో మీకు ఎదురు తెరిగిన దళితులను పోలీసులతో థర్డ్ డిగ్రీ చేయించి, వారిని ఇబ్బందులకు గురి చేయడం నిజం కాదా...? ఉద్యమాకారులు ప్రవీణ్‌యాదవ్, బాలరాజులను ఎవరు హతమార్చారో.. మీకు తెలియదా...? బిసి కులంలో ముదిరాజ్ బిడ్డవైన నీవు బిసిగా చెప్పుకోవడానికి సిగ్గుపడుతావని బిఆర్ఎస్ నేతలు వారి వారి ప్రకటనలో తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇక్కడి ప్రజలు కేసిఆర్ బొమ్మ చూసి, ఏడుసార్లు మిమల్ని గెలిపిస్తే.. ఇక్కడున్న కార్యకర్తలను, నేతలను, ప్రజలను నట్టేట వదిలి, అధికారం కోసం మీరు మల్కాజ్‌గిరి వెళ్లడం నిజం కాదా..? మీ ఆస్తులను కాపాడుకోవడానికి మీరు రాజకీయాల్లో రంగులు పులుముతున్నారని బిసిగా ఉన్న ఈటల రాజేందర్ బిసి కులాలకు చేసిన ఉపకారమేమిటో..? ఆత్మవలోకనం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నేతలు ఈటల రాజేందర్‌కు హితవు పలికారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాలపై మీకు చిత్తశుద్ధి ఉంటే 42శాతం బిసి రిజర్వేషన్ బిల్లును మీ బిజెపి ప్రభుత్వంతో మెప్పించి, ఒప్పించి బిల్లును అమోదింపజేయాలని, ముసలి కన్నీరు కార్చద్దని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేసారు.









# హుజూరాబాద్ వార్త

## మానవహక్కుల వేదిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఈనెల 12వ తేదిన హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16వస్మారక సదస్సుకు చెందిన గోడ పత్రికను శనివారం కరీంనగర్ జిల్లా



జమ్మికుంట పట్టణంలో ఉమ్మడి జిల్లా మానవ హక్కుల వేదిక సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ మూడు దశాబ్దాల పాటు ఆయన చేసిన విశేష కృషి నేడు తెలుగు రాష్ట్రాలలో ప్రజలు ఇంక మర్చిపోలేదని ఆయన అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం కార్యచరణ ద్వారా మానవహక్కులు అందరు తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కోసం ఆయన బతికినంత కాలం ఆరాటపడ్డారని అచ్యుత్‌కుమార్ అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర మానవ హక్కుల సంఘం నేతలు, విద్యావేత్తలు, సామాజిక వాదులు తీసుకునే నిర్ణయాలను ఆయన వెల్లడించారు. బస్తర్ ఎవరిది..? ఆదివాసీల కోసం భవిష్యత్తు కోసం పోరాటం.. ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కొత్త తరహా భూ దొంగతనాలు అనేక అంశాలపై వక్తలు మాట్లాడుతారని అచ్యుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చైతన్య, కె సదానందం, ప్రశాంత్, ఎసుబాబు, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో.. లైవ్ ఫిష్ మర్చంట్‌ను ప్రారంభించిన జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్.. పింగిలి రమేష్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా వ్యాపారకేంద్రమైన జమ్మికుంట పట్టణంలో శనివారం పట్టణ ప్రజలకు 24గంటలు సౌకర్యార్థం లైవ్ ఫిష్ (24గంటలు ప్రాణంతో నీటిలో ఉన్న చేపలను) విక్రయించే కేంద్రాన్ని డిసిఎంఎస్ దుకాణం సముదాయాల వద్ద కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ చేతుల మీదుగా ప్రారంబించారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన ప్రాణంతో ఉన్న చేపలను 24గంటలు తక్కువ ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ఎస్ ఫిష్ మర్చంట్‌ను ఏర్పాటు చేసినట్లు పింగిలి రమేష్ తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు వైద్యులు సూచిస్తున్నట్లుగా మాంసహారాలకన్న ముఖ్యంగా ఉమేగా త్రి ఫ్యాట్ పోషకాలను ఉన్న ప్రకృతి సిద్ధంగా లభించే చేపల మార్కెట్ లైవ్ ఫిష్‌ను అందించాలన్న సంకల్పంతో సురేష్ ముందుకు వచ్చాడని రమేష్ వెల్లడించారు. ఈ షాపు ప్రజలు కోరుకున్న పలు రకాల ఆరోగ్యకరమైన చేపలను ప్రజలకు అందిస్తే.. తక్కువ సమయంలోనే షాపు అభివృద్ధి చెందుతుందని పింగిల రమేష్ అశాభావం వ్యక్తం చేసారు. అదేవిధంగా వివాహాది శుభాకార్యాములకు, ఇతర కార్యక్రమాలకు ముందస్తు ఆర్డర్ ఇస్తే చేపలను ఎన్ని క్వింటాళ్ల వరకైన డ్రెస్సింగ్ (శుభ్రం) చేసి అందిస్తామని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మత్స కారులు, చేపలు అమ్మే మహిళలు పలువురు పాల్గొన్నారు.



# కుల వివక్షతతో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటున్నారు

## -ముఖ్యమంత్రికి పెద్దపల్లి కలెక్టర్‌పై ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లాలోని వివిధ గ్రామాల్లో సమష్టిగా సొంత ఖర్చులతో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కుల వివక్షతతో విగ్రహాలు ఏర్పాటు చేయవద్దంటూ హుకుం జారీ చేసి దళిత అనగారిన వర్గాలను అవమాన పరుస్తూ, దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఆరోపించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వపరంగా మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు దళిత వర్గాల పట్ల జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరును ఆధారాలతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన దరఖాస్తుల స్వీకరిస్తున్న, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ చిన్నారెడ్డికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్‌లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దళిత అనగారిన వర్గాల ప్రజల మద్దతుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని దళిత ప్రజలు వ్యతిరేకిచ్చే విధంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారని చిన్న రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరుపై, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలవడమే కాక మంత్రులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి కూడా తీసుకువెళ్తామని, రాష్ట్ర స్థాయి విజిలెన్స్ ఉన్నత అధికారికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత బహుజన సంఘాలను కలుపుకొని రాజకీయాలకు అతీతంగా నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

# నిబంధనలను అతిక్రమించి కార్పొరేట్ పాఠశాలల నిర్వహణ

## - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్

గోదావరిఖని, ప్రభాతవార్త:





ప్రతి నెల రెండవ శనివారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంజయ్ గాంధీనగర్‌లో గల శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్, ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీ, సప్తగిరి కాలనీల్లోని శ్రీ చైతన్య పాఠశాలలు నిబంధనలను అతిక్రమించి పాఠశాలలను నిర్వహిస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌ల పేరుతో పాఠశాలల నిర్వహించటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కేవలం ఈ కార్పొరేటు పాఠశాలలకే స్పెషల్ క్లాసులకు అనుమతి ఇచ్చి ఇతర పాఠశాలలకు అనుమతి ఇవ్వపోవటంపై ఆంతర్యం ఏమిటో ఎంఈఓ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటన్నింటిలో కూడా పదో తరగతి విద్యార్థులు ఉన్నారని, కానీ ఎక్కడా కూడా ఏ పాఠశాల కూడా 2వ శనివారం స్పెషల్ క్లాసుల పేరు తోటి సెలవు దినాలలో పాఠశాలలు నిర్వహించటం లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ కార్పొరేట్ పాఠశాలలపైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎఐటియుసి మాసపత్రికల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎఐటియుసి మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 జిడికె 1వ గనిలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఎఐటియుసి మాసపత్రికలను ఆయన పిట్ కమిటీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ పత్రికలో వస్తున్న వ్యాసాలను కార్మిక వర్గం చదివి అవగాహన పెంచుకొని ఆదరించాలని ఆయన కోరారు. పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించిన ఘనత ఎఐటియుసి కి ఉందని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, సిర్ర మల్లికార్జున్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, ఎం.దేవేందర్ రెడ్డి, పి.రమేశ్ గౌడ్, జి.శంకరయ్య, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని ఖండించిన మాల సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సుప్రీం కోర్టు జడ్జి డిఆర్.గవాయిపై జరిగిన దాడిని మాల సంఘం తీవ్రంగా ఖండిరచింది. గోదావరిఖని మాల సంఘం కార్యాలయంలో శనివారం నాయకులు మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన జడ్జిపై ఇలాంటి దుశ్చర్యలు జరగడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చ తేవడమే కాకుండా న్యాయవ్యవస్థ స్వతంత్రతపై, భావ ప్రకటన స్వేచ్ఛ, రాజ్యాంగంపై దాడిగా మేము భావిస్తున్నామని అన్నారు. తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మాలం మధు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య, జన విజ్ఞాన పరిషత్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, నంది నరేష్, టీం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, దాసరి రాజు, ముక్కా సుదర్శన్, పిట్టల వెంకటి, కడమండ శ్రీహరి, గడ్డం నారాయణ, బొమ్మక వెంకటేశ్వర్లు, నల్లి శంకర్, దెబ్బేట భానుచందర్, దాసరి కిష్టయ్య, దాసరి రమేష్, దారా కుమార్, గూటం కొమరయ్య తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనాను వీక్షించిన రైతులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతు సోదర సోదరీమణులకు రూ.42 వేల కోట్లు విలువైన వ్యవసాయ పథకాలను రూపొందిస్తూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు రైతులతో కలిసి వీక్షి ంచారు. అన్నదాతల గౌరవం, సమృద్ధి భారత్ నిర్మాణం కోసం పీఎం ధన్‌ధాన్య యోజన, దళహన్ ఆత్మనిర్భర్ మిషన్, వ్యవసాయ అవసర సదుపాయాలు, పశుసంవర్ధక, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1100కి పైగా పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించి శిలాన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి మనోహర్, డైరెక్టర్లు బొజ్జ మల్లయ్య, బావు రాజేందర్, అప్పాల తిరుమల, పాపని లక్ష్మినారాయణ, బండ శంకర్, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తోపాటు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మంచిర్యాల వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అమరగని ప్రదీప్, సురేష్ రెడ్డి, మహేందర్, ప్రవీణ్, దిలీప్, రాజేశం, మనోహర్, పర్వతాలు, జగన్, సందీప్, కరుణాకర్, సంతోష్, వెంకటేశం, తిరుపతి, రవి, పోచమల్లు తదితరులున్నారు.

# ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకేతోపాటు తన కుమారునికి వివాహానికి ఆహ్వానిస్తూ పెళ్లి పత్రికను అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుని వివాహానికి ఆహ్వానిస్తూ పెళ్లి పత్రికను అందజేశారు.



# వాడపల్లి ఎస్ఐ, పిసి సస్పెన్షన్ పై హెచ్ఆర్సీ ఆదేశాలు అవాస్తవం

### వార్తాపత్రికల్లో అసత్య ప్రచారాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు

### నల్లగొండజిల్లాఎస్పీ శరత్ చంద్రపవార్



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు ll :** నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీస్ ఎస్సై, కా ని స్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హ క్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచి కలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. దామచర్ల మం డలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్ధు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేయగా వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీ య మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదుకు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీ కాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీని ఆదేశించినట్లు వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచార ణ చేసి నివేదిక సమర్పించమని ఆదే శాలు ఇవ్వడం జరిగింది. ఈ సం ద ర్భంగా వాస్తవ విషయాలు తెలుసు కోకుండా అసత్య ప్రచా రాలు వార్తా పత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల విషయములో రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పని చేయాలి

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 11 :**



బీసీ రిజర్వేషన్ల బిల్లుకు శాసన సభలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చా యంటేనే ఆ బిల్లులకు రాష్ట్రములోని ప్రజలందరి మద్దతు ఉన్నట్లని ప్రజల అభిప్రాయాన్ని ఆమోదించే బాధ్యత గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి కేంద్ర ప్రభుత్వం బిజెపి బాధ్యత వహించాలని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ మతోన్మాది బూటు విసరడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ వ్యాపారస్తులు ధరలు తగ్గించ కపోవడం వలన వ్యాపారులకే లబ్ధి చేకూర్నుంది ఏమైనా కార్లు బైకులకు మాత్రమే తగ్గించారని, కేంద్ర పర్యవేక్షణ చేసి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుటకు జిల్లా స్థాయిలో సదస్సు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు తోట నర సింహాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కిరణ్ , జగన్నాథం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

**ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి ..**

**పార్టీ విధేయుడికి, సమన్వయంతో పనిచేసే వారికే డిసిసిగా అవకాశం..**

**జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్..**

**గుమ్మల మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని తీర్మానించిన పార్టీ శ్రేణులు.. ..**

**డిసిసి కోసం పలువురు దరఖాస్తులు ..**

**గుమ్ములకు మద్దతుగా వినతి పత్రాలు అందజేసిన పార్టీ శ్రేణులు**

**నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు ll :** డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి అన్నారు. డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబం ధించి శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యా లయంలో అబ్జర్వర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య యుతంగా, పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే మొట్ట మొదటగా నల్గొండ నియోజకవర్గంలో మొదటి సమావేశం నిర్వహించామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్, మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామకానికి సంబంధించి అందరి అబి ప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని, అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగు తుందని తెలిపారు. రాజకీయ సమీ కరణలను, అభిప్రాయా లను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి సెక్రటరీ, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ మాట్లాడుతూదేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా, పారదర్శకంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేస్తుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో డీసీసీ అధ్యక్షుల ఎంపికకు సమావేశాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. పార్టీలో ఎవరైనా డిసిసి అధ్యక్షుని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. డిసిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ శ్రేణులు వ్యక్తిగతంగా కానీ, సమిష్టిగా కానీ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంట్లో కూర్చుని అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపిలో అమిత్ షా కనుసైగతో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు...కాంగ్రెస్ పార్టీలో మాత్రం పారదర్శకంగా డిసిసి నియామకం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ దిశా, నిర్దేశ ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు డిసిసి అధ్యక్షుని ఎన్నిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా విశ్వ రంజన్ మహంతి, సంపత్ కుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామని తెలిపారు. గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకుల తరఫున మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు వారికి దరఖాస్తులు అందజేశారు. వీరితో పాటు డిసిసి అధ్యక్ష పదవి కోసం పున్న కైలాస్ నేత, కొండేటి మల్లయ్య, దైద రవీందర్ దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో సేవాదళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కాల్వ సుజాత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి, నల్లగొండ మాజీ జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పున్నకైలాస నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, దైద రవీందర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, దైద రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని వివిధ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

# రెండు గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల ,ప్రభాతవార్త**

మల్యాల మండలం పోతారం 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పోత్నార, రాజారం గ్రామాలలో ఈనెల 12 ఆదివారం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆకునూరు శ్రీనివాస్ తెలిపారు, టి ఆర్ నగర్ 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తు పనుల వల్ల రెండు గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

# రాజాసింగ్ పై తక్షణ చర్యలు తీసుకోవాలి

### నల్లగొండ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతి



**నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు ll :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం పై మహారాష్ట్ర ఇండోర్ దసరా ఉత్సవాల్లో చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాజాసింగ్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని నల్లగొండ మిలాద్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక డీఎస్పీ శివరాం రెడ్డికి శనివారం కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాసింగ్ వ్యాఖ్యలతో ముస్లింల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే పలు సార్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి జైలుకు వెళ్లినప్పటికీ మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈసారి కూడా కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ అడ్వకేట్ మసీ ఉద్దీన్, సెక్రటరీ ఆబిద్, కాజా హౌస్ మోహియోద్దీన్, ఫసియుద్దిన్, జమాల్ ఖాద్రి, అహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి



**దేవరకొండ,అక్టోబర్ ll, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణ ములో అయ్యప్ప స్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్ర కుమార్ ను సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మకాం చంద్రమోళి, బొడ్డుపల్లి కృష్ణ, మాడం రాములు, నల్లగాసు సత్యనారాయణ, పగిడిమర్రి సతీష్, చేరుపల్లి జయలక్ష్మి, జనీబాబ, వాజిద్ టీ, వడత్య బాలు, పాత్లవత్ లక్ష్మణ్, వడత్య గణేష్, రాజు, మణి, ఉన్నారు.

# బిజెపి పార్టీని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

## బిజెపి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలకేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బిజెపి పార్టీపై ప్రధాని మోదీ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిజెపి నాయకులు,ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు శనివారం మాట్లాడుతూ..బీసీలకు వెన్నుదన్నుగా ఉండే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.బిజెపి పార్టీని ప్రధానమంత్రి మోడీ ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు.ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీసీ రిజర్వేషన్లను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతమంది బీసీలకు మంత్రివర్గంలో చోటు కల్పించారో చెప్పాలని అన్నారు.తమ ప్రధాని మోడీ బీసీ బిడ్డ కాబట్టే కేంద్ర ప్రభుత్వంలో ఎంతో మందికి మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే బీసీ అయినప్పటికీ మంత్రి పదవి ఇవ్వలేని స్థితిలో మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.బీసీ బంధు ద్వారా లబ్ధిపొందిన వ్యక్తులు కూడా విమర్శించడం విడ్డురంగా ఉందని అన్నారు.42 శాతం రిజర్వేషన్లు రావని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు.బిజెపి పార్టీ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, ట్రెజరర్ బాలకృష్ణ రావు,ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మొగుళ్ల శ్రీహరి, కార్యదర్శి లౌడ్య శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు గడ్డం గణేష్,మోతి నితిన్, అక్కినపల్లి నరసింహారావు,నేవూరి కిషన్,పండుగ గంగాధర్,తర్రే నరసయ్య,గసికంటి వెంకటి,లౌడ్య మహిపాల్,పడాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

## -సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

## -మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:

బలహీన వర్గాలకు చెందిన బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేస్తుందని, బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్పై బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూబీఆర్ఎస్ నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతిలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారనీ, ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకుఓటమి తప్పదని తెలిసే చట్ట బద్దత లేని జీవోని విడుదల చేసి సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తుందన్నారు. సర్పంచ్లు, ఎంపీటీసీలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో బీసీ బంధు, అనేక పథకాల ద్వారా లబ్ధి పొందిన కాంగ్రెస్ నాయకులు నేడు కేసీఆర్ను విమర్శించడం.సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డగోలు హామి ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు గడుస్తున్న వాటిని నిలబెట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. బీసీలకు ఉన్న చట్టాలను సవరించకుండానే ఎన్నికల కోసం 12 శాతం



రిజర్వేషన్ జీవో తీసుకువచ్చి కోర్టులో కేసుఉన్నప్పటికి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసి ప్రజలను, ప్రజాప్రతినిధులను ఆయోమయానికి గురి చేసి కోట్ల రూపాయలను ప్రజా ధనాన్ని వృధా చేశారన్నారు. చట్ట బద్దత లేని జీవోని విడుదల చేసి కేసీఆరు, బీఆర్ఎస్ ను సాకు చెప్పడం సిగ్గుచేటన్నారు. బీసీలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు చట్టసవరణ చేసి గవర్నర్ వద్ద ఉన్న బిల్లును పాస్ చేయించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ పెట్టి ముందుకు వెళ్లాలన్నారు. ప్రజలకు న్యాయం చేయకుండా ఎన్నికల కోసం ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూ ఉపన్యాసాలు చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కంటె రెడ్డి, మాడిశెట్టిఆనందం, కర్ణవత్తుల దేవేంధర్, దుబ్బ రవి, ఉప్పులూటి గణేష్, గొల్లెం నర్సింగ్, పెద్దులు, గంగాధర్, సుదర్శన్, కొండయ్య, నర్సయ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖతర్‌లో తెలంగాణ ధూంధాం

ప్రభాతవార్త కొనరావుపేట:





ఖతర్ దేశంలోతెలంగాణ ప్రజా సమితి ధూంధాం కార్యక్రమం ఐడియల్ ఇండియన్ స్కూల్ ఓపెన్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ ధూమ్ ధామ్ ఆట పాట చాలా ఆటహాసంగా జరిగింది. ప్రజా సమితి అధ్యక్షులు గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిధిగా ఇండియన్ ఎంబసీ కౌన్సిలర్ హెడ్ శ్రీ వైభవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగాయాంకర్ రాములమ్మ సింగర్ వరం తన ఫోక్ సాంగ్స్ తో అలరించారు. తెలంగాణ ధూంధాం ఆటలతో పిల్లలు మహిళల నృత్య ప్రదర్శన అందర్నీ ఆలరించాయి అనంతరం తెలంగాణ వంటావార్పు కార్య క్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సమితి కతర్ వైస్ ప్రెసిడెంట్ మండలఅశోక్.కార్య నిర్వహకులు హారిక, సతీష్. వేణు ప్రసాద్ రాధిక , గౌరి సతీష్, మనోజ్ కుమార్ ఉపేందర్, శృతి ఉపేందర్ , లక్ష్మన్కతర్ తెలంగాణ ప్రజా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు స్టే తో అయోమయంలో పోటీ దారులు

చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని యుద్ధ ప్రాతిపదికన ముందుకొచ్చిన అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. కోర్టు స్టే తో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో లేవో అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుకోవాలని సూచనప్రాయంగా సూచించింది. అయితే హైకోర్టు ఇచ్చిన స్టే ప్రకారం ప్రభుత్వానికి రెండు వారాలు గడువును ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని పిటీషనర్లను ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రక్రియ అంతా మోసమని, ఇది ముమ్మాటికి సాధ్యం కాని అంశమని ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తి పోస్తున్నాయి. . గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న బిల్లు అమలు అయ్యేంతవరకు వేచి చూడాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం గడువు కోరకుండా, ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం సరైన నిర్ణయం కాదని మండిపడుతున్నారు.

# వేములవాడ వార్త

## నిరుపయోగంగా ప్రయాణ ప్రాంగణాలు

చందుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో లక్షల రూపాయలతో నిర్మించిన ప్రయాణ ప్రాంగణాలు నిరుపయంగా మారాయి, చందుర్తి మండలంలో మర్రిగడ్డ, బండపల్లి, చందుర్తి, లింగంపేట, నర్సింగాపూర్, అనంతపల్లె, మూడపల్లి, జోగాపూర్ తదితర గ్రామాల్లో నిర్మించిన ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ఆర్టీసీ బస్టాండ్ లో కి ప్రయాణికులు రాకపోవ డంతో ఈ బస్టాండులు భిక్షాటకులకు నిలియంగా మారాయి. కొన్ని బస్టాండ్ లు శిథిలావస్థకు చేరాయి.ఈ బస్టాండ్‌లకు మరమ్మత్తులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు కూర్చోవడానికి వీలు లేకుండా పోయింది. ఇప్పటికైనా బస్టాండ్‌లకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మున్నూరు కాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట -ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘ0 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వేల్పుల రాజయ్య ఉపాధ్యక్షులు గోపు పరశురాములు బుట్టం పరశురాముల నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి బి ఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య మాజీ ఎంపీపీ చంద్రయ్య నాయకులు ఆరె మహేందర్. కేందా గంగాధర్.శ్రీనివాస్‌లు సన్మానించారు.

## పెంపుడు కుక్కల పట్ల జాగ్రత్త వహించాలి

### -సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త:

తగు సమయంలో పిల్లలకు వ్యాది నిరోదక టీకాలు వేయించి వారి ప్రాణాలను కాపాడాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని రజక బజార్‌లో నిర్వహించిన వ్యాది నిరోదక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించి గర్భిణి స్త్రీలను నమోదు చేయాలని, సమయపాలన పాటించాలని ఏఎన్ఎంలకు, ఆశాలకు సూచించారు. జాతీయ పోషన మాసోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పెంపుడు కుక్కల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని వాటికి తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని, లేనియెడల కుక్క గిరినా, కరిచినా రేబిస్ వ్యాదిన పడి మరణించే అవకాశం ఉందన్నారు. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో శుభ్రంచేసి గాయంపై క్లాత్ చుట్టి టీటీ ఇంజక్షన్ వేసుకోవాలని, అలాగే రేబిస్ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి, అరుణ, అంగన్వాడి టీచర్ రజిత, ఆశాలు పద్మ, కోమలత, కల్పన, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేరు సంఘం నాయకులు

మంథని ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూత నందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి రూ.20 లక్షల ను కేటాయించడం శుభ పరిణామమని మంథని మేరు సంఘం నాయకులు అన్నారు.మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు మేర కులస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మంథని పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు, పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మేర కుల మహిళలు, పురుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్ష్మీ మ్నారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్ లతో పాటు మేరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదు

**-పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**-ట్రినిటీలో డిప్లమా ప్రెషర్స్ డే వేడుకలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:







క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే సాధించలేదని ఏదీ లేదని ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ సెమినార్ హాల్లో శనివారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల డిప్లమా ఫ్రెషర్స్ డే వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందని, టెక్నాలజీని ఉపయోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందే విధంగా ప్రయత్నించాలని, తద్వారా తమ యొక్క తల్లిదండ్రుల కలలను నెరవేర్చిన వారు అవుతారని అని అన్నారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. తదనంతరం డిప్లమాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, రాజిరెడ్డి, సూపర్ వంశీ రాజు, డిప్లమా ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటం ద్వారా బిసి రిజర్వేషన్లు సాధించుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

వేములవాడ, ప్రభాతవార్త:




పోరాటం ద్వారా బిసి రిజర్వేషన్లు సాధించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ పిలుపునిచ్చారు. వేములవాడలోని పార్టీ డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ బిసిల పట్ల ప్రేమలేని పార్టీ బిజెపి అని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్నద అన్నారు. బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42శాతం రిజర్వేషన్లు ప్రకటింపజేయాలని అన్నారు. బిసి బిడ్డగా చెప్పుకుంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ బిసి రిజర్వేషన్ల కోసం మాట్లాడకపోవడం సిగ్గు చేటని, వెంటనే బిసి సమాజానికి ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. తెలంగాణలో బిజెపిని లేకుండా చేస్తే తప్ప 42శాతం రిజర్వేషన్లు బిసిలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమవుతుందన్నారు. 42శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బిసిలు రోడ్ల మీదకు వచ్చిన పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు ముక్తి కాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, సూరం పద్మ, నాయకులు మాసం సురేష్, సావనపల్లి రాములు, సామల నరసింహ రెడ్డి, శివ తదితరులున్నారు.




# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఓదెల, ప్రభాత వార్త:



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఓదెల మండలం భీమరిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ఈ శిబిరంలో 150 మంది పాల్గొని విశేషం స్పందన ఏర్పడింది పాల్గొన్న వారికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ భీమారిపల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల ఎంపిక పోటీలు



గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆర్జీ 1 ఆధ్వర్యంలో సిఇఆర్ క్లబ్‌లో ఆర్జీ 1, 2 ఏరియాలకు సంబంధించి కళాకారులకు ఎంపిక పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సింగరేణి స్థాయి కల్చరల్ పోటీలకు ఆర్జీ 2 కళాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కర్ణాటక సంగీతంలో వంశీ నాయక్, గజల్ విభాగంలో బంభక్ రాకేష్, జానపద గీతంలో కనకం రమణయ్య, గిటార్ విభాగంలో దుర్గా కోటి, మోత్ ఆర్గాన్లో అదిల్ మొహమ్మద్, హాస్యవల్లరిలో నీలం మదన్మోహన్, ఫ్లూటు విభాగంలో గీస రామారావు, జానపద బృంద నృత్యంలో కనకం రమణయ్య బృందం ఎంపికయ్యింది. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సింగరేణి విశ్రాంత కళాకారులు, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు కవంపల్లి స్వామి, కాశిపాక రాజమౌళి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అండ్ 2 స్పోర్ట్స్ సూపర్ వైజర్లు రమేష్ కుమార్, నరేందర్ రెడ్డితోపాటు కో ఆర్డినేటర్లు సత్యనారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

# దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన మంత్రులు ఉత్తమ్, సీతక్క

హన్మకొండ బ్యూరో.అక్టోబర్ 11. ప్రభాత వార్త.

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు హన్మకొండ నివాసం నందు రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క ) ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించి నారు..ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) వారోత్సవాలు శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ శ్రీ అయిల్నేని శ్రీనివాసరావు హాజరయ్యారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాచార హక్కు చట్టం దేశంలోని ప్రతి పౌరుడికి లభించిన అత్యంత శక్తివంతమైన సాధనం. అని ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను పెంచి,ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని అన్నారు. అవినీతి నిర్మూలనకు అస్త్రంల పనిచేస్తుంది ప్రభుత్వ పాలనలో, సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించి వెలుగులోకి తీసుకురావడానికి ఆర్ టి చట్టం ఒక ముఖ్యమైన అస్త్రం అన్నా రు. ప్రజలు ఆర్ టి ఐ ద్వారా సమాచారం పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే మానవ హక్కులకు సంబంధించిన ఎలాంటి న్యాయపరమైన సందేహాలు ఉన్నా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘన న్యాయపరమైన



సందేహాలకు న్యాయం అందించేందుకు కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ నక్క గంగారాం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ నక్క రమేష్, జగిత్యాల జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పద్మ, జగిత్యాల జిల్లా మహిళ కన్వీనర్ శైలజ, జగిత్యాల జిల్లా ఇంచార్జి సంగేమ్ ముత్తయ్య,గొల్లపల్లి మండలం ప్రెసిడెంట్ నరహరి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మండలం ఎక్జ్యూటివ్ మెంబెర్ రామ్ చందర్సామాజిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

---

# శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం

ఎస్సై .రమేష్

చందుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ అన్నారు, చందుర్తి మండలంలో కట్ట లింగంపేట గ్రామంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాల నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్ ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్‌ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం



అందించాలన్నారు,యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు,గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

# సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు



భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో సమాచార హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తున్నట్లు సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వెల్లడిం చారు. భూపాల పల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో నిర్వహించినటువంటి సమాచార హక్కు చట్టం వారోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జియం మాట్లాడుతూ .... సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్య భారతదేశంలో పారదర్శకత మరియు జవాబుదారీతనానికి ఒక బలమైన సాధనంఅని అన్నారు . ఈ చట్టం ప్రజలకు తమ హక్కులను తెలుసుకునే మరియు ప్రభుత్వ విధానాల గురించి సమాచారం పొందే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు . ఇది ప్రజల సాధికారతకు మరియు ప్రభుత్వంలో విశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది అని తెలియజేశారు . భూపాలపల్లి ఏరియా లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు . 2024 సంవత్సరంలో, భూపాలపల్లి ఏరియా లో మొత్తం 44 ఆర్ టి ఐ దరఖాస్తులు వచ్చాయి అని , వీటిలో 43 దరఖాస్తులు సకాలంలో పరిష్కరించబడ్డాయని తెలియజేశారు . అదేవిధంగా, 2025 సంవత్సరంలో ఈ రోజు వరకు, మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయని , వీటిలో 37 దరఖాస్తులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలియజేశారు . ఈ పరిష్కారాలు ఉద్యోగుల పారదర్శకత మరియు సమర్థతతో పనిచేస్తున్నారని స్పష్టంగా కనబడుతుందని తెలియజేస్తుదని, అయినప్పటికీ, మనం ఇంకా మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలన్నారు . ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని తెలియజేశారు. ఇది సింగరేణి సంస్థ లో ప్రదర్శకత ను నిర్ధారిస్తుందన్నారు . మనం అందరం కలిసి, ఈ చట్టాన్ని బలోపేతం చేయడానికి మరియు ప్రజలకు సమాచారం సకాలంలో, సమర్థవంతంగా అందించడానికి కట్టుబడి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం కవీంద్ర, ఏజీఎం( సివిల్) రవికుమార్, డీజీఎం పి.రాజేశ్వర్ , ఏజీఎం మాల ఎర్రన్న . పర్సనల్ మేనేజర్ కాపూరి మారుతి, పర్చేస్ అధికారి ప్రదీప్, ఎస్టేట్ అధికారి, కార్తీక్, డివైపియం గుండు రాజు, పర్సనల్ ఆఫీసర్, విశ్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించిన జిల్లా కలెక్టర్

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ మృతిచెందగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద శనివారం హన్మకొండ లోని వారి నివాసంలో కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

---

# ధర్మపురి వార్త

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన శనిగరపు అశోక్ అనే వ్యక్తి అనారోగ్య కారణంతో రెండు రోజుల క్రితం మృతి చెందగా,మృతుడి కుటుంబానికి 19981999 ఎస్సెస్సీ మిత్ర బృందం సభ్యులు రూ,16 వేలు సాయం అందించారు. మృతుడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, సదరు మిత్ర బృందం సభ్యులు తమ వంతుగా ఇట్టి విరాళాన్ని అందించారు.

## దశబ్దాలుగా బీసీలకు ద్రోహం

బీసీలంతా ఇకనైనా ఏకం కావాలి

మున్నూరుకాపు యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్

బీర్ పూర్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9 పైన హైకోర్టులో స్టే విధించడం బీసీలకు తీవ్ర అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో రిజర్వేషన్ బిల్లు పై పక్రియ జరుపకుండా రెండేళ్లగా నాటకాలు ఆడి కోర్టులో నిలబడని జీవో తీసుకొచ్చి బీసీ వర్గాల ప్రజలకు నోటికాడి ముద్దను లాగేసారని రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని బీర్పూర్ మండల మున్నూరు కాపు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ విమర్శించారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ నేతలతో ఢిల్లీ వేదికగా కొట్లాడి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అధికారికంగా అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అలాగే తెలంగాణ లోని బీసీ సమాజం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించకపోతే మన భవిష్యత్తు మన ముందు తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనుగాదొక్కాలని చూస్తున్న అగ్రకుల నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని అప్పుడే మన రాజ్యాధికారం మన హక్కులను సాధించుకుంటామని పేర్కొన్నారు.

## అంగన్వాడిలకు కనీస వేతనాలు ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లకు కనీస వేతనాలు రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు మహాసభ కన్నె సులోచన అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆకుల రాజు మాట్లాడుతూ అంగన్వాడిలను అనేక రకాల పనులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వడంలేదన్నారు. శ్రీవిద్య, నూతన విద్యావిధానం పేరుతో అంగన్వాడి వ్యవస్థలు నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం ప్రాజెక్టు కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధారా సుజాత, అధ్యక్షురాలిగా సరోజ, కార్యదర్శిగా రోజా, కోశాధికారిగా హేమ లతో పాటు మరో 20మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ సంఘాల నుండి సీఐటీయు అనుబంధ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో పర్వతగిరి, అమనగల్ సెక్టార్‌కు చెందిన వెంకటమ్మ, భద్రమ్మ, ఇందిరా, ఉపేంద్ర, శ్రీలత, పార్వతి, జైరా నాయకత్వంలో పలువురు అంగన్వాడి టీచర్లు సిఐటియులో చేరగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ నాయకురాలు సులోచన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

# ధర్మాన్ని అనుసరించిన వారిపైనే భగవంతుడు కృప ఉంటుంది

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు

ధర్మపురి, ప్రభాతవార్త:





మానవులై పుట్టినందుకు ప్రతి ఒక్కరూ ధర్మాన్ని అనుసరించాలని, ఎవరైతే ధర్మాన్ని అనుసరిస్తారో, వారిపైనే భగవంతుడి కృప ఉంటుందని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు, బ్రహ్మశ్రీ కోటేశ్వరరావు అన్నారుధర్మపురి క్షేత్రంలో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో చాగంటి కోటేశ్వరరావుచే రెండు రోజులు పాటు నిర్వహించనున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ గోదావరి నది ఎంతో గొప్పదని, అలాంటి నది తీరాన ఉన్న ధర్మపురి క్షేత్రం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ప్రపంచంలో 84 లక్షల జీవరాశులు ఉన్నాయని, అందులో మానవజన్మ ఒక్కటే అత్యంత శ్రేష్టమైనదని, విచక్షణతో ఆలోచించే గుణం కేవలం మానవులకు మాత్రమే ఉందని, ఎవరైతే ధర్మాన్ని పాటిస్తారో వారి జోలికి యమ ధర్మరాజు వెళ్లరని అన్నారు. ధర్మం గురించి వేదంలో చక్కగా వివరింపబడిందని, ధర్మాన్ని పట్టుకున్న వారు ఈశ్వరుడి పాత్రకు గురవుతారని అన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందిస్తే అది దైవ సేవతో సమానమని పేర్కొన్నారు. భూమి మీదికి వచ్చిన ప్రతి ఒక్కరూ, తిరిగి వెళ్ళవలసిందేనని, సృష్టి, స్థితి, లయ అనేవి భగవంతుడి శక్తితో మాత్రమే నడుస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ భగవంతుడితో కృతజ్ఞత భావంతో ఉండాలని, తమకు ఏది ఇవ్వలేదని భగవంతుడిని నిందించ కూడదని, మానవ శరీరం ఇవ్వడమే దేవుడు ఇచ్చిన వరమని అన్నారు. ధర్మపురి క్షేత్రంలో నరసింహస్వామి ఆలయం అత్యంత శక్తివంతమైనదని, స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావించాలని సూచించారు. అలాగే నరసింహ శతకం అనేది అన్ని శతకాలల్లో వజ్రం లాంటిదని వివరించారు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే బాధలు అనేవి ఉండవని పేర్కొన్నారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆయన దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, స్థానిక దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు, నూనె గింజ పంటలను ప్రోత్సహించాలి
-క్వింటాల్ కు 1000 ప్రోత్సాహం అందజేయాలి
-మాజీ మంత్రి జీవన్ రెడ్డి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు, నూనె గింజలు సాగు ప్రోత్సహించి క్వింటాలుకు వెయ్యి రూపాయల ప్రోత్సాహం అందజే యాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భావాల్లో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూవై ఎస్ రాజశేఖర్ రెడ్డి పప్పు దినుసులు నూనె గింజలకు మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహకంగా 200/ అందజేశారన్నారుకేంద్రం రాష్ట్రం సమన్వయంతో పప్పు దినుసులు, నూనె గింజలకు రూ.1000 ప్రోత్సాహకం అందించాలి. అన్నారు పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేపట్టాలంటే కోతుల బెడద నివారణ తో పాటు గిట్టుబాటు కల్పించాలి అన్నారు రైతాంగానికి కోతుల బెడద గురించి శాసన మండలిలో చర్చించామని గుర్తు చేశారు. రసాయనిక ఎరువుల కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, ప్రోత్సాహకాలు సేంద్రీయ ఎరువులకు అందించాలి అన్నారు ఆరోగ్యానికి మేలు చేసేనాణ్యమైన దిగుబడి కావాలి...పప్పు దినుసులు ఉత్పత్తి కి ప్రోత్సాహకాలు కల్పించాలి అన్నారుప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం లో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని చెబుతూ, సేంద్రీయ ఎరువుల వినియోగం పెరగాలని చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారుద న్, ధాన్య కృషి యోజన ప్రధాన మంత్రి భవిషత్ కార్యాచరణ రూపొందించాలి అన్నారు. రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ సాగు చేయాలని చెప్పడం హర్షించదగ్గవిషయం. కోతుల బెడద నివారణకు పామాయిల్ సాగు చేయాలని చెప్పడం సరసరికాదన్నారు. చిన్న రైతుకు సాగు సాధ్యం చేయడం ఎలా సాధ్యం అవుతాది అన్నారు కోతుల బెడద నివారణ పై దృష్టి కేంద్రీకరించాలి అన్నారు ఈ ప్రమాదాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టకపోతే వ్యవసాయ సాగు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది అన్నారు కోతుల పునరుత్పత్తి నిలిపి వేసేలా ప్రతి జిల్లా లో స్టెరిలైసేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి రైతులు పంట సాగుల రక్షణ కోసం పంట చుట్టూ సోలార్ ఫెన్సింగ్ పై 50 శాతం రాయితీ ఇవ్వాలి ప్రభుత్వాలను కోరారురసాయనిక ఎరువుల అధిక వినియోగం తో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి సేంద్రియ ఎరువులు ప్రోత్సాహంతో పాటు సబ్సిడీ అందజేయాలని పేర్కొన్నారుపొంచి ఉన్న ప్రమాదాన్ని నివారిం చేందుకు ఇంటి అవసరాల కోసం సేంద్రీయ సాగు చేపడుతున్నారు అన్నారురసాయనిక ఎరువులకు కల్పించే రాయితీలు, సేంద్రీయ ఎరువుల తయారీకి కల్పించాలి. రైతుగా, ప్రజా ప్రతినిధిగా సుదీర్ఘ నా అనుభవాని జోడించి చెబుతున్నానని పేర్కొన్నారుప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, సీఎం రేవంత్ రెడ్డి కి విన్న వించుకుంటున్న. భవిషత్ వ్యవసాయ సాగు, సేంద్రీయ ఎరువుల వినియోగం పెరిగేలా చర్యలు చేపట్టాలి. రసాయనిక ఎరువులకు కల్పిస్తున్న రాయితీ లు సేంద్రీయ ఎరువులకు కల్పిస్తూ, ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలో అన్నారు. భారత ప్రధాన మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం రేవంత్ రెడ్డి, చట్ట సభలకు ఎన్నికైన ప్రతినీదులాందరికీ లేఖా రాస్తాను అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు నునే గింజల సాగు ప్రోత్సహించడంతోపాటు క్వింటాలుకు 1000 రూపాయలు ప్రోత్సాహం అందజేయాలని రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులు ప్రోత్సహిస్తూ సబ్సిడీపై అందజేయాలని గ్రామాలు పట్టణాలలో కోతుల బెడద లేకుండా చూడాలని వాటితో పంట నష్టం తో పాటు గ్రామాలలో ఆర్థిక నష్టం ఎంతగానో జరుగుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై దృష్టి పెట్టి రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చలిగల్ రాజేందర్ పొలాస నందయ్య బండ శంకర్ కొత్త మోహన్ రమేష్ బాబు, గంగాధర్ మన్సూర్ దుర్గయ్య చాంద్ పాషా రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 2 ఉద్యోగినికి సన్మానం

చందుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజురి వెంకటేశం దేవేంద్రల కు మార్తె రాజూరి శ్రీవాణి గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన సందర్భంగా బిజెపి నాయకులు పొంచేట్టి రాకేష్ ఆధ్వర్యంలో శనివారం శ్రీవాణిని సన్మానించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గ్రూప్2 ఉద్యోగం సాధించి చందుర్తి మండల కేంద్రానికి వన్నె తీసుకురావడం గర్వకారణం అన్నారు, మధ్యతరగతి కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు కష్టపడి చదివించి తమ బిడ్డను ఉన్నత స్థానంలో చూసి సంతోషిస్తున్నారని శ్రీవాణిని చూసి నేటితరం యువత చదువులో ముందుండి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త రాజు, గుగ్గిళ్ళ సాగర్, బత్తుల వంశీ, వెంగళ వెంకటేష్, మేడిశెట్టి శ్రీహరి చిలుక రాము తదితరులు పాల్గొన్నారు.



# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రభాతవార్త కొనారావుపేట పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం కొనరావుపేట మామిడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలనుఅందజేసారు.. ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాలను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని పేదవాడి కళ్ళ నెరవేరిందని ఆయన అన్నారు నెరవేరిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు సాగర్ మల్లారెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక సత్సంగం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్ లోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ రోడ్లో గత ఆరుమారసాల క్రితం ప్రాణ ప్రతిష్ట గావించిన శ్రీలక్ష్మి ్మ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభమై ఆరు మాసాలు గడిచి 25 సత్సంగాలు పూర్తయిన సందర్భంగా శనివారం ప్రత్యేక సత్సంగం జరిగింది. స్వామివారికి పంచామృత ,అభిషేకం, అలంకరణ, సత్సంగం, గోవింద నామాల పఠనం, జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు యాంసాని శ్రీకాంత్ మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారంతో 25 వారాలు సత్సంగం నిర్విరామంగా జరిగిందని అన్నారు. సత్సంగ్ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ నిర్వాహకులు భక్తుల సహకారంతో 25 వారాలు సత్సంగం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. లక్ష్మీదేవి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలుగొందుతున్నాడని, కోరిన కోరికలు తీర్చే దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అని, మేము గత కొంతకాలంగా ప్రతి శని వారం స్వామివారి సత్సంగానికి వెళ్తున్నామని, ఎంతో ఆనందం కలుగుతుందని తవుటు రామచంద్రం అన్నారు. సత్సంగానికి భక్తులు భజననేర్చుకోవడానికి అధిక సంఖ్యలో వస్తున్నారని, సత్సంగ్ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ ఎంతో ఓపికగా వచ్చిన మహిళలందరికీ భజనలు నేర్పుతున్నారని అన్నారు. అతి తక్కువ సమయంలోనే సత్సంగం వందలాది భక్తులచే అలరారుతోందని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు, యాంసాని మహేష్, సత్సంగ్ నిర్వాహకులు, కోటగిరి శ్రవణ్ కుమార్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు మాతలు పాల్గొన్నారు.